గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 174, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, బుధవారం - 31- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

చరిత్ర సృష్టించిన మహిళా షూటర్..
మనూ భాకర్‌పై ప్రశంసల వర్షం

పారిస్: భారత షూటర్ మనూ భాకర్ చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు క్రియేట్ చేసింది. మనూ భాకర్ తొలుత మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది. గతంలో ఇండియా తరపున

కేరళలో కొండచరియలు విరిగిపడి.. 42 మంది మృతి

ఢిల్లీ : కేరళలో విషాద ఘటన చోటుచేసుకుంది. వయనాడ్ జిల్లాలో మెప్పాడి సమీపంలోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగి పడ్డాయి. ఈ ఘటనలో కొండ చరియల క్రింద వందలాది మంది చిక్కు కున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 42 మంది మరణించినట్లు అధికారులు చెబు తున్నారు. మిగతా..2లో

ప్రచారంలో కమలా హారిస్ దూకుడు..
3.60లక్షల మంది వాలంటీర్ల మద్దతు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష పోటీకి సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌ను ఎదు ర్కొనేందుకు డెమోక్రాట్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే భారీ మొత్తంలో విరాళాలు వెల్లు వెత్తుతుండగా.. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది వాలంటీర్లు చేరడం విశేషం. దేశ అధ్యక్షుడు జో బైడెన్ రేసు

కేంద్ర మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలు అనుమానాలు కలిగిస్తున్నాయి

- అందరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలని పెమ్మసాని అంటున్నారన్న షర్మిల
- దానర్థం ఇక ఆరోగ్యశ్రీ లేనట్టేనా? అంటూ షర్మిల సందేహం
- కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్

అమరావతి: ఆరోగ్య శ్రీ పథకం అమలుపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు అనుమానాలు కలిగిస్తున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలని పెమ్మసాని అంటున్నారని, మిగతా..2లో

ఆగస్టు పదిహేను పండుగ

ఇంచార్జి మంత్రులు వస్తున్నారా ?

ఆగస్టు 15 వేల జిల్లా ఇంచార్జి మంత్రులే జెండా వందనం

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు ఇంకా ఎక్కడా జరగలేదు

జిల్లా ఇంచార్జి మంత్రులు అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తారు

మొత్తం పరిస్థితులను ఒక కొలిక్కి తేవాలన్నా కూడా అనుభవం అవసరం

అమరావతి : తొందరలో ఆగస్ట్ పదిహేను పండుగ జరగనుంది. ఈ నేపథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఇంచార్జి మంత్రు లను వివిధ జిల్లాలకు నియమిస్తుందా అంటే చేయవచ్చు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు ఇంకా ఎక్కడా జరగలేదు.

అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేస్తే చర్యలు తప్పవు

పల్నాడు జిల్లాలో అటవీశాఖ ఉద్యోగులపై స్మగర్ల దాడి

ఇద్దరు అధికారులకు గాయాలు

ఘటనను తీవ్రంగా ఖండించిన పవన్ కల్యాణ్

అమరావతి : వన్యప్రాణులను అక్రమ రవాణా చేసినా, అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసినా చర్యలు తప్పవని ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. మిగతా..2లో

స్కూల్ విద్యార్థులకు10 రోజుల బ్యాగ్‌లెస్ డేస్..

న్యూఢిల్లీ, జులై 30: పాఠశాలల్లో విద్యార్థులపై ఒత్తిడి తగ్గించడానికి, అభ్యసనను ఆహ్లాదకరంగా, ప్రయోగాత్మకంగా మార్చడానికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించాలని నిర్ణయించింది. విద్యా సంవత్సరంలో 10 రోజులు బ్యాగ్‌లెస్ డేస్ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్‌టీ సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో భాగంగా ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. దీని ద్వారా ఆరు

సీఎం రేవంత్ రెడ్డికి బిగ్ షాక్, బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యే

హైదరాబాద్ : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తిరిగి సొంత గూటికి చేరారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరిన ఆయన తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో

న్యాయ విచారణపై
బిఆర్ఎస్ ది ద్వంద్వ వైఖరి

- తిన్నింటివాసాలు లెక్కపెట్టే లక్షణం బిఆర్ఎస్ నేతలకు ఉంది
- పార్టీవారికి ఇచ్చిన పనుల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆగ్రహం
- కమిషన్ రద్దు చే యాలన హైకోర్టుకు వెళ్లారని ఆయన తెలిపారు
- విచారణ ఎ దుర్కోవాల్సిందేనని హైకోర్టు చెప్పింది
- తెలుగుదేశంలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి సభలో మాట్లాడానని సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : బిఆర్ఎస్ పాలనలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో భారీగా అ వినీతి జరిగిందని సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించా రు.విద్యుత్ అంశంపై న్యాయవిచారణ కోరింది బిఆర్ఎస్ సభ్యులేనని, నిజానిజాలు బయటకు వస్తాయని వద్దంటున్నది వాళ్లేనని ఆయన వ్యాఖ్యానించారు.వాళ్ల పార్టీవారికి ఇచ్చిన పనుల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ సమావేశాల్లో విద్యుత్ అంశంపై వాడివేడీ చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌ఘఢ్ విద్యుత్ కోనుగోలు, యాదాద్రి పవర్‌ప్లాంట్ కు సంబంధించిన న్యాయవిచారణ అంశంపై ఆ యన మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చర్లపల్లి జైల్లో ఉన్నట్లు మాట్లాడుతున్నారని,

నితీష్ దూరంగా... బాబు దగ్గరగా..!

ఢిల్లీ : వేల కోట్లు బడ్జెట్ లో పెట్టినా నితీష్ అలక మాత్రం వీడడం లేదు. ఆయన ప్రత్యేక హోదా డిమాండ్ ని ఎత్తుకున్నారు. బీహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ డిమాండ్ తోనే తిరిగి అధికారం పొందగలమని ఆయన ఆలోచిస్తున్నారు. అయితే ప్రత్యేక హోదా అన్నది బీహార్ కి ఇవ్వడం సాధ్యపడదని కేంద్ర మంత్రి ఒకరు తేల్చి చెప్పేశారు. ప్రత్యేక హోదా దక్కాలంటే దానికి తగిన ప్రమాణాలు సరిపోవాలని కూడా స్పష్టం చేసారు. ఆ తరువాత కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీహార్ కి పెద్ద పీట వేశారు. ఏకంగా 26 వేల కోట్ల నిధులను కేటాయిస్తూ సంచలన నిర్ణయమే కేంద్రం తీసుకుంది. ఈ నేపథ్యంలో బీహార్ ఏపీలకే కేంద్ర బడ్జెట్ అని నిందలు కూడా ఎన్డీయే సర్కార్ మోసింది. ఇంత చేసినా నితీష్ కుమార్ మాత్రం ఎన్డీయేను టెన్షన్ పెడుతూనే ఉన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి ఇండియా కూటమికి చెందిన ముఖ్య మంత్రులు హాజరు కాలేదు. కేంద్రం బడ్జెట్ లో వివక్ష చూపించింది అని వారు నిరసనగా ఈ మీటింగ్ కి

ప్రతిపక్ష నేత హోదా కోసం జగన్ పిటిషన్...
స్పీకర్ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు

జగన్ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు

ప్రతిపక్ష నేత హోదా కోసం స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడి

స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు

తదుపరి విచారణ మూడు వారాలు వాయిదా

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కోసం వైసీపీ అధినేత, మాజీ సీఎం మిగతా..2లో

భారత్ ప్రపంచ శక్తిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటుంది

- సీఐఐ ఆధ్వర్యంలో బడ్జెట్ అనంతర సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ
- భారత్ 8 శాతం వృద్ధి రేటుతో దూసుకెళుతోందని వెల్లడి
- మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే రోజు దగ్గర్లోనే ఉందని స్పష్టీకరణ

చరిత్ర సృష్టించిన మహిళా షూటర్..
మనూ భాకర్‌పై ప్రశంసల వర్షం

మొదటి పేజి తరువాయి

ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు క్రియేట్ చేసింది. మనూ భాకర్ తొలుత మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది. గతంలో ఇండియా తరపున ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ఉన్నారు. 1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హార్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ సిల్వర్ పతకాలను గెలిచారు. ఇప్పటి వరకు భారత్ తరపున రెండు ఒలింపిక్స్ పతకాలు సాధించిన వాళ్లలో ప్రిచార్డ్, సుశీల్ కుమార్, పీవీ సింధు, భాకర్ ఉన్నారు. వారిలో ప్రిచార్డ్, భాకర్ మాత్రం ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించారు. ఇక సుశీల్, సింధులు.. వేర్వేరు ఒలింపిక్స్‌లో పతకాలను కైవసం చేసుకున్నారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్ లో రెజ్లర్ సుశీల్ కాంస్యం, 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నారు. ఇక హైదరాబాదీ షట్లర్ పీవీ సింధు.. 2016 రియో గేమ్స్‌లో సిల్వర్ మెడల్, ఆ తర్వాత టోక్యో 2020 గేమ్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నది. హర్యానాకు చెందిన షూటర్ మనూ మరో చరిత్ర సృష్టించే అవకాశాలు ఉన్నాయి. ఒకే ఎడిషన్‌లో మూడు మెడల్స్ గెలిచే అవకాశం ఉన్నది. 25 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో మనూ ప్రాతినిధం వహిస్తున్నది. రెండు పతకాలు సాధించిన షూటర్ మనూ భాకర్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో షూటర్ మనూ పట్ల గర్వంగా ఉందన్నారు.

కేరళలో కొండచరియలు విరిగిపడి.. 42 మంది మృతి

మొదటి పేజి తరువాయి

వయనాడ్ జిల్లాలో మె ప్పాడి సమీ పం లోని కొన్ని ప్రాం తాల్లో కొండ చరి యలు విరిగి పడ్డాయి. ఈ ఘట నలో కొండ చరి యల క్రింద వందలాది మంది చిక్కు కున్నట్లు తెలు స్తోంది. ఇప్పటికే 42 మంది మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న కేరళ విపత్తు నిర్వహణ సంస్థ, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈఘటనలో గాయపడినవారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కొండచరియలు విరిగిపడిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. వయనాడ్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడిన విషయం తెలిసి ఆందోళనకు గురయ్యానని చెప్పారు. ప్రమాదంలో గాయపడిన, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల చుట్టూ తన ఆలోచనలు తిరుగుతున్నాయన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్‌తో మాట్లాడి కేంద్రం నుంచి అవసరమైన అందిస్తామని చెప్పామని ప్రధాని తెలిపారు. "కొండ చరియలు విరిగిపడిన వార్త విని ఆవేదనకు గురయ్యాను. మృతుల కుటుంబాలకు నా సంతాపాన్ని తెలియజేస్తున్నా" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ప్రచారంలో కమలా హారిస్ దూకుడు..
3.60లక్షల మంది వాలంటీర్ల మద్దతు

మొదటి పేజి తరువాయి

ట్రంప్‌ను ఎదు ర్కొనేందుకు డెమోక్రాట్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే భారీ మొత్తంలో విరాళాలు వెల్లు వెత్తుతుండగా.. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది వాలంటీర్లు చేరడం విశేషం. దేశ అధ్యక్షుడు జో బైడెన్ రేసు నుంచి వైదొలిగిన అనంతరం.. కమలా హారిస్‌కు డెమోక్రటిక్ పార్టీ నుంచి పోటీకి మార్గం సుగమమైంది. దీంతో షికాగోలో వచ్చే నెల జరగనున్న పార్టీ జాతీయ సమావేశంలో ఆమె అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ క్రమంలో పార్టీలో ఆమెకు మద్దతు కూడా పెరుగుతోంది. ప్రచారం ప్రారంభించిన వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను ఆమె బృందం సేకరించడం గమనార్హం. వీటిలో ఎక్కువ మొత్తం కొత్త మద్దతుదారుల నుంచే అందినట్లు తెలుస్తోంది. "కమలా హారిస్ ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రోజురోజుకు విశేష ఆదరణ లభిస్తోంది. ఒక వారంలోనే 200 మిలియన్ల డాలర్ల విరాళాలు సేకరించాం. అయితే.. ఇందులో మూడింట రెండు వంతుల విరాళాలు కొత్త మద్దతుదారుల నుంచే అందాయి. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది భాగమయ్యారు" అని హారిస్ ఫర్ ప్రెసిడెంట్ బాటిల్‌గ్రౌండ్ స్టేట్స్ డైరెక్టర్ డాన్ కన్నీనెన్ వెల్లడించారు. 'నాపై దాడిని లైవ్‌లో చూసి'.. మెలానియా పరిస్థితిని వెల్లడించిన ట్రంప్ కాగా.. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు 100 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ తీవ్రంగా యత్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.

స్కూల్ విద్యార్థులకు10 రోజుల బ్యాగ్‌లెస్ డేస్..

మొదటి పేజి తరువాయి

నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించాలని నిర్ణయించింది. విద్యా సంవత్సరంలో 10 రోజులు బ్యాగ్‌లెస్ డేస్ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్‌టీ సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో భాగంగా ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. దీని ద్వారా ఆరు నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులు అందరూ 10 రోజులపాటు బ్యాగ్‌లెస్ పీరియడ్‌లలో పాల్గొనవల్సి ఉంటుంది. %చీజ్రూ% 2020 నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఈ మార్గదర్శకాలు విడుదల చేశారు. 10 బ్యాగ్‌లెస్ రోజులను బోధన-అభ్యాస ప్రక్రియలో అంతర్భాగంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. కేవలం పుస్తకాల బరువును తగ్గించడం మాత్రమే కాకుండ.. పుస్తకాల ద్వారానే జ్ఞానసముపార్జన జరగాలనే విధానానికి భిన్నంగా విద్యార్థులను అనుభవపూర్వక పనివిధానంలో భాగస్వాములను చేస్తారు. ఆయా రోజుల్లో విద్యార్థులు తమ కిష్టమైన పనులు చేయవచ్చు. అంటే కార్పెంటరీ, ఎలక్ట్రిక్, తోటపని, కుండల తయారీ, వంటలు, గాలిపటాల తయారీ, వాటి ఎగరవేత, పుస్తకాల ప్రదర్శన ఇలా తమకిష్టమైన పనులన్నీ చేయవచ్చు. ఈ పది రోజులలో చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నాలు, స్థానిక కళాకారులతో సమావేశాలు, ఉన్నత విద్యా సంస్థలను సందర్శించడం వంటి వాటి ద్వారా పిల్లలకు పాఠశాల వెలుపల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలియజేశాయలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వీటితోపాటు విద్యార్థులందరూ ఈ పది రోజుల బ్యాగ్‌లెస్ పీరియడ్‌లలో వడ్రంగులు, తోటమాలి, కుమ్మరులు, కళాకారులు మొదలైన స్థానిక వృత్తి నిపుణుల వద్ద శిక్షణ పొందవచ్చు. దీని వల్ల పుస్తక జ్ఞానం, అనువర్తన మధ్య సరిహద్దులు తగ్గడమే కాకుండా, పని ప్రదేశాలలో నైపుణ్యాలను పిల్లలకు తెలియజేయవచ్చు. తద్వారా భవిష్యత్తులో కెరీర్ మార్గాన్ని నిర్ణయించుకోవడంలో విద్యార్థులకు సహాయపడుతుందని మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ బ్యాగ్ రహిత సీరియస్ విద్యా సంవత్సరంలో ఎప్పుడైనా అమలు చేయవచ్చని తెలిపింది.

కేంద్ర మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలు అనుమానాలు కలిగిస్తున్నాయి

మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు అనుమానాలు కలిగిస్తున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలని పెమ్మసాని అంటున్నారని, దానర్థం రాష్ట్రంలో ఇక ఆరోగ్యశ్రీ లేనట్టేనా? అని షర్మిల సందేహం వ్యక్తం చేశారు. కేవలం ఆయుష్మాన్ భారత్ పథకాన్నే అమలు చేయాలనుకుంటున్నారా? మీ కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని నిలిపివేసే ఆలోచన చేస్తోందా? అందుకే ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నారా? పెండింగ్ లో ఉన్న బకాయిల చెల్లింపుపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. బిల్లులు చెల్లించే మీ ప్రభుత్వమే బిల్లులు రావడం లేదు అని సమాధానం చెబుతోంది... ఇది దేనికి సంకేతం? ఆయుష్మాన్ భారత్ కింద కేంద్రం ఇచ్చే 5 లక్షలతోనే సరిపెడితే మరి రాష్ట్రం ఇచ్చేది ఏమీ లేదా? ఆరోగ్యశ్రీ కింద ఇక వైద్యం ఉండదని చెప్పకనే చెబుతున్నారా? అని షర్మిల నిలదీశారు. "గత వైసీపీ ప్రభుత్వం రూ.1,600 కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టింది. దాంతో ఆసుపత్రులు కేసులను తీసుకోవడమే మానేశాయి. ఇప్పుడు కూటమి మంత్రుల మాటలు పథకం అమలుకే పొగపెట్టేలా ఉన్నాయి. దీనికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలి. ఆరోగ్యశ్రీ... డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అద్భుత పథకం. కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకానికి కూడా ఆరోగ్యశ్రీనే ఆదర్శనం. ఇలాంటి పథకాన్ని నీరుగార్చాలని చూస్తే సహించేది లేదు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకంపై వెంటనే స్పష్టత ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న రూ.1,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. ఆరోగ్య శ్రీ పథకానికి ఏ లోటు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

అటవీ శాఖ ఉద్యోగులపై
దాడి చేస్తే చర్యలు తప్పవు

మొదటి పేజి తరువాయి

అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసినా చర్యలు తప్పవని ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విజయపురి సౌత్ రేంజిలో అటవీ ఉద్యోగులపై దాడి ఘటన పట్ల పవన్ తీవ్రంగా స్పందించారు. ఈ దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు. దీనిపై ఆయన పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడారు. వన్యప్రాణుల అక్రమ రవాణాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల వద్ద జంతువుల అక్రమ రవాణాదారులు అటవీశాఖ సిబ్బందిపై దాడి చేసి గాయపర్చడం తెలిసిందే. స్మగర్ల దాడిలో రేంజి ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి, బీట్ ఆఫీసర్ మహేశ్ బాబులకు గాయాలయ్యాయి. కాగా, జంతువుల స్మగ్లర్లు అందరూ ఒకే కుటుంబానికి చెందినవారని తెలుస్తోంది.

ఆగస్ట్ పదిహేను పండుగ

మొదటి పేజి తరువాయి



ఈ నేపథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఇంచార్జి మంత్రు లను వివిధ జిల్లాలకు నియమిస్తుందా అంటే చేయవచ్చు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు ఇంకా ఎక్కడా జరగలేదు. వాటికి జిల్లా ఇంచార్జి మంత్రులే అధ్యక్షత వహిస్తారు. అవి జిల్లా స్థాయిలో అత్యంత కీలకమైన సమావేశాలుగా ఉంటాయి. ఆ సమావేశాలలో తీసుకునే నిర్ణయాలే పవర్ ఫుల్ గా ఉంటాయి. వాటినే ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. అలా జిల్లా ఇంచార్జి మంత్రులు అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తారు. దాంతో పాటుగా జిల్లా అభివృద్ధి ప్రభుత్వం పార్టీల మధ్య కో ఆర్డినేషన్ వంటి వాటిలో కూడా ఇంచార్జి మంత్రుల పాత్ర ఎంతో ముఖ్యంగా ఉంటుంది. టీడీపీ కూటమి ఇంచార్జి మంత్రుల నియామకం తొందరలోనే చేపట్టాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. కొన్ని జిల్లాలలో మంత్రులు కొత్తవారుగా ఉన్నారు. ఆయా జిల్లాల భారాన్ని వారు మోయలేని పరిస్థితి ఉందని అంటున్నారు. అంతే కాదు మొత్తం పరిస్థితులను ఒక కొలిక్కి తేవాలన్నా కూడా అనుభవం అవసరం అని అంటున్నారు. కీలకమైన ఉత్తరాంధ్రాలో విశాఖకు ఒకే ఒక మంత్రి ఉన్నారు. దాంతో విశాఖకు ఇంచార్జి మంత్రి ఉండాలని అంటున్నారు. విజయనగరం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా కొత్తవారే కావడంతో పాటు కూటమిలోనూ టీడీపీలోనూ అంతా ఒక్కటిగా ఉంచేలా ఇంచార్జి మంత్రి ఉంటే బాగుంటుందని అంటున్నారు. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య కో ఆర్డినేషన్ కూడా అవసరం అని అంటున్నారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ అర్హులను ఎంపిక చేయడంతో పాటు కూటమి భాగస్వాముల మధ్య పొరపొచ్చాలు లేకుండా అంతా కలసి కూర్చుని ఒక మాట మీదకు రావాలన్నా జిల్లా బాధ్యుడిగా ఒకరిని నియమించాల్సి ఉందని అంటున్నారు. ఇక ఆగస్టు 15 వేల జిల్లా ఇంచార్జి మంత్రులే జెండా వందనం చేస్తారు. ఆ సంప్రదాయం ఉంటూ వచ్చింది. దాంతో ఈసారి దాని కంటే ముందే ఇంచార్జి మంత్రుల నియామకం జరుగుతుందా అన్న చర్చ మొదలైంది. మొత్తం 26 జిల్లాలు ఏపీలో ఉన్నాయి. మంత్రులు చూస్తే 24 మంది ఉన్నారు. దాంతో వీరిలో ఎవరికి ఇంచార్జి మంత్రి పదవులు ఇస్తారు అన్న చర్చ కూడా సాగుతోంది. ఈ విషయంలో తెలుగుదేశం నుంచి చూస్తే 20 మంది మంత్రులు ఉన్నారు. జనసేన నుంచి ముగ్గురు ఉన్నారు. బీజేపీ నుంచి ఒకరు ఉన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు కాకుండా మిగిలిన వారిని ఇంచార్జి మంత్రులుగా నియమించే ప్రతిపాదన అయితే ఉండొచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

న్యాయ విచారణపై బిఆర్ఎస్ ది ద్వంద్వ వైఖరి

మొదటి పేజి తరువాయి

విద్యుత్ అంశంపై న్యాయవిచారణ కోరింది బిఆర్ఎస్ సభ్యులేనని, నిజానిజాలు బయటకు వస్తాయని వద్దంటున్నది వాళ్లేనని ఆయన వ్యా ఖ్యానించారు.వాళ్ల పార్టీవారికి ఇచ్చిన పనుల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ సమావేశాల్లో విద్యుత్ అంశంపై వాడివేడీ చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌ఘఢ్ విద్యుత్ కోనుగోలు, యాదాద్రి పవర్‌ప్లాంట్ కు సంబంధించిన న్యా యవిచారణ అంశంపై ఆ యన మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చర్లపల్లి జైల్లో ఉ న్నట్లు మాట్లాడుతున్నారని, కెసిఆర్ సత్యహరిశ్చంద్రుడికి ప్రతిరూపంలో ఉన్నట్లు చెబుతున్నారని సిఎం రేవంత్ ఎద్దేవా చేశారు. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే బీఆర్ఎస్ సభ్యుల నిజాయతీ బయటకు వచ్చేదని ఆయన వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోర్టుల నిర్ణయాలను తప్పుదోవ పట్టించేలా మా ట్లాడుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఇలా మాట్లాడితే ప్రాసిక్యూట్ చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కమిషన్ రద్దు చే యాలన్న హైకోర్టుకు వెళ్లారని ఆయన తెలిపారు. విచారణ కమిషన్ రద్దు చేయమని, విచారణ ఎ దుర్కోవాల్సిందేనని హైకోర్టు చెప్పిందని ఆయన వెల్లడించారు. కమిషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టుకు కూడా చెప్పిందని, చైర్మన్ ప్రెస్‌మీట్ నిర్వహించారన్న అభ్యంతరంపై కోర్టు మ మ్మల్ని అడిగిందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చైర్మన్ మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందా అని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సు ప్రీంకోర్టుకు చెప్పామని ఆయన వెల్లడించారు. క మిషన్ రద్దు చేయాలన్న వాళ్ల విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించిందని, కెసిఆర్ వాదనను సుప్రీంకోర్టు తి రస్కరించిందని పేర్కొన్నారు. భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారని, రెండేళ్లలో పూర్తి చేస్తామన్నా ప్రాజెక్టుకు ఏడేళ్లు పట్టిందని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.విద్యుత్ కమిషన్ ఎదుట కెసిఆర్ ఎం దుకు హాజరుకావడం లేదని సిఎం ప్రశ్నించారు.

విద్యుత్ కొనుగోళ్లపై

విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టు కూడా చెప్పిందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సాయంత్రం వరకు నియమిస్తామని, బిఆర్ఎస్ వాదనలు అక్కడ చెప్పాలని సిఎం రేవంత్ స్పష్టం చేశారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందన్న ఉద్దేశ్యంతోనే కమిషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారని, విద్యుత్ అంశంలో విచారణ వద్దని కోర్టును అడిగారని సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

కమీషన్లకు ఆశపడే..

బిఆర్ఎస్ పాలనలో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మించారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అప్పటికే ఆ టెక్నాలజీని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని ఆయన గుర్తుచేశారు. అప్పటి బిఆర్ఎస్ నేతలు కమీషన్లకు ఆశపడి ఇండియా బుల్స్ అనే గుజరాత్ కంపెనీతో కూడబలుక్కొని, బిహెచ్ఈఏల్ నుంచి నామినేషన్ బేసిస్ మీద సబ్ క్రిటికల్ టెక్నాలజీ మెషీన్లు కొనుగోలు చేశారని ఆయన పేర్కొన్నారు.

సోనియాగాంధీ దయ, జైపాల్‌రెడ్డి కృషి వల్లే..

విద్యుత్ వినియోగం ప్రాతిపదికనే విద్యుత్ విభజన జరిగేలా జైపాల్‌రెడ్డి చేశారని సిఎం రేవంత్ పేర్కొన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు 36 శాతం, ఎపికి 64 శాతం విద్యుత్ వచ్చేలా ఉందన్నారు. జైపాల్‌రెడ్డి కృషి వల్ల వినియోగం ఆధారంగా తెలంగాణకు 54 శాతం వచ్చేలా విద్యుత్ విభజన జరిగిందని సిఎం రేవంత్ గుర్తుచేశారు. ఉత్పత్తి సామర్థ్యం ప్రకారం 36 శాతం తెలంగాణలో, 64 శాతం ఎపిలో ఉందని ఆయన తెలిపారు. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ దయ, జైపాల్‌రెడ్డి కృషి వల్ల రాష్ట్రం విద్యుత్ సమస్య నుంచి గట్టెక్కిందని సిఎం రేవంత్ కొనియాడారు.

వాళ్ల అబద్ధాలు మానకపోతే, నేను నిజాలు చెప్పడం మానను

యాదాద్రి పవర్ ప్రాజెక్టు 2021లోపు పూర్తి చేస్తామని ఒప్పంద చేసుకున్నారని, ఇప్పటికి పూర్తి కాలేదని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తికి మరో రెండేళ్లు పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో దిగమింగింది తేల్చడానికే విచారణ కమిషన్ వేశామని

ఆయన వెల్లడించారు. మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశంలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి సభలో మాట్లాడానని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. తనను జైలుకు పంపించినా భయపడలేదని నిలబడి కొట్లాడానని ఆయన పేర్కొన్నారు. వాళ్ల అబద్ధాలు మానకపోతే, తాను నిజాలు చెప్పడం మానానని ఆయన హెచ్చరించారు.

బిఆర్ఎస్ డిఎన్ఏనే తిన్నింటివాసాలు లెక్కపెట్టడం.సిఎం

బిఆర్ఎస్ పార్టీ డిఎన్ఏలోనే నమ్మిన వారిని మోసం చేసే లక్షణం ఉందన్నారు. పదేళ్లు ఎవరితో కలిసి పనిచేసిన సహచరులను అగౌరపరిచారని ఎక్కడైనా ఉందా అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. గురువుకు పంగనామాలు పెట్టడం ఎక్కడైనా ఉందా ? నేను మిత్రులను మిత్రులులాగే చూస్తానని, సహచరులను సహచరులాగే చూస్తానని, పెద్దలను గౌరవిస్తానని సిఎం రేవంత్ పేర్కొన్నారు. తిన్నింటివాసాలు లెక్కపెట్టే లక్షణం బిఆర్ఎస్ నేతలకు ఉందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ డిఎన్ఏనే తిన్నింటివాసాలు లెక్కపెట్టడమని ఆయన ఎద్దేవా చేశారు. నమ్మిన వారిని మోసం చేసే లక్షణం బిఆర్ఎస్‌దేనని ఆయన పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలోనే నిర్ణయం తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ కోతలు ఉండకూడదని రాజశేఖర్ రెడ్డి నిర్ణయించారని, యూపిఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే హైదరాబాద్‌కు ఆదాయం పెరిగిందని సిఎం తెలిపారు.

భారత్ ప్రపంచ శక్తిగా తన స్థానాన్ని
మరింత సుస్థిరం చేసుకుంటుంది

ఢిల్లీ: ఎన్డీయే 3.0 ప్రభుత్వ పాలనలో భారత్ ప్రపంచ శక్తిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నా మూడో దఫా పాలనలో భారత్ ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ధీమా వ్యక్తం చేశారు. సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) ఆధ్వర్యంలో నిర్వహించిన బడ్జెట్ అనంతర సదస్సులో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారత్ 8 శాతం వృద్ధి రేటుతో పైపైకి దూసుకెళుతోందని, మన దేశం మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే రోజు ఇంకెంతో దూరం లేదని అన్నారు. కరోనా సంక్షోభ సమయంలో అభివృద్ధి గురించి మాట్లాడుకునేవాళ్లమని, భారత్ త్వరలోనే అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందని తాను ఆనాడు చెప్పినట్టు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు దేశంలో అదే జరుగుతోందని వివరించారు. కరోనా మహమ్మారితో యుద్ధం అనంతరం కూడా భారత్ ను ఉన్నత ఎత్తులకు తీసుకెళ్లామని చెప్పారు. "ప్రపంచ వృద్ధిలో మన దేశ వాటా 16 శాతం. ప్రస్తుతం మూల ధన వ్యయం 11.11 లక్షల కోట్లుగా ఉంది. గత పదేళ్లలో మూల ధన వ్యయం ఐదు రెట్లు పెరిగింది. పదేళ్ల కాలంలో దేశ బడ్జెట్ ను మూడింతలు చేశాం. నూతన ఆవిష్కరణలతో కొత్త ఒరవడి సృష్టించేందుకు భారత్ పరుగులు తీస్తోంది" అని మోదీ వివరించారు.

సీఎం రేవంత్ రెడ్డికి బిగ్ షాక్, బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యే

మొదటి పేజి తరువాయి

ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరిన ఆయన తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. గద్వాల ఎమ్మెల్యే తిరిగి బీఆర్ఎస్ బాట పట్టడంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టైందని విశ్లేషకులు అంటున్నారు. ఇటీవల కేటీఆర్ ను కలిసి కృష్ణ మోహన్ రెడ్డి...ఇవాళ బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు ప్రకటించారు.

రెండు నెలల్లోనే

: - జులై 6న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇంతలోనే ఆయన మనసు మార్చుకుని గులాబీ పార్టీకి తిరిగి వచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్న సమయంలో...కాంగ్రెస్ నుంచి బ్యాక్ టు బీఆర్ఎస్ అని గద్వాల ఎమ్మెల్యే ఆ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ ఘర్ వాప్సీ మొదలుపెట్టిందని విశ్లేషకులు అంటున్నారు. బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్ లో విలీనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు పన్నుతున్న తరుణంలో...ఓ ఎమ్మెల్యే చేజారిపోవడం గట్టి ఎదురుదెబ్బే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇప్పుడు రాస్కోండి "బీఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెస్ అబ్బా'' అని బీఆర్ఎస్ ట్వీట్ చేసింది.

బీఆర్ఎస్ టు కాంగ్రెస్

:- 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టింది. అసెంబ్లీ ఫలితాలలో కాంగ్రెస్ 64, సీపీఐ 1, బీఆర్ఎస్ 39, ఎంఐఎం 7, బీజేపీ 8 సీట్లు సాధించాయి. 65 సీట్లతో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. అయితే కాంగ్రెస్ అధికారం చేపట్టిన తొలినాళ్లలో...ప్రభుత్వం

బిజెపి ప్రభుత్వం వెంటనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, సిపిఐ నాయకులు

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): బయ్యారంలో ఉక్కు పరిశ్రమ వెంటనే ఏర్పాటు చేయాలి బయ్యారం ఉక్కు పరిశ్రమకై పోరాట కేసులో భాగంగా మంగళవారం కోర్టుకు హాజరైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, సిపిఐ నాయకులు నవీన్, మేక వీరన్న, దర్శ నాయక్, కేదాసు రమేష్ యాకయ్య హాజరైనారు. ఈ సందర్భంగా భరత్ చందర్ రెడ్డి, రేషపల్లి నవీన్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో విఫలమైందని, మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వెంటనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి 8 మంది ఎంపీలు ఢిల్లీలో మోడీ ముందు కొట్లాడి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేలా చర్యలు తీసుకోకపోతే ఎన్ని కేసులు అయినా కూడా బయ్యారం ఉక్కు పరిశ్రమకే ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి అని అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని మాయమాటలు చెప్పి బీసీలకు అన్యాయం చేస్తుందని మానుకోట ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర ఓబీసీ మోర్చ శాఖ పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.

డిమాండ్లు

తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేయాలి. గొల్ల కురుమలకు రెండో దశ గొర్రెలను పంపిణీ చేయాలి. మత్స్యకారులకు సబ్సిడీతో కూడిన చాప పిల్లల పంపిణీ చేయాలి. ముదిరాజ్ గంగపుత్ర, పద్మశాలి, గౌడ, మేదరి, చాకలి, ఇతర బీసీ కులస్తులకు కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. జేసీ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి లు చింతల శివకృష్ణ, గంధసిరి మధు, మానుకోట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు చుక్కల నరేష్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపంగి జంపయ్య, బ్రహ్మచారి, రజనీకాంత్ గౌడ్, బీసీ జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12,000 తక్షణమే ప్రకటించి అమలుచేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శేషగిరి భవన్లో టాటా మ్యాజిక్ వర్కర్స్ యూనియన్ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రీ బస్సులు నడిపించడం వలన ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోయి ఆటో ఫైనాన్స్ కట్టలేక కుటుంబాన్ని పోషించలేక రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మనం ఎన్నో చూశాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా ఆటో డ్రైవర్ కి సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీని తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ఫైనాన్స్ కంపెనీల పై చర్య తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి గెద్దాడి నగేష్ మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఆ యూనియన్ అధ్యక్షులుగా అల్లకొండ శ్యామ్ ఉపాధ్యక్షులుగా శివనా బాలాజీ ప్రధాన గా అక్రమ్ సహాయ కార్యదర్శిగా వెంకట్ తిరుపతి రావు దేవర్ల మధు శంకర్ నాగేశ్వరరావు లక్కినేని రాజు, హేమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంను సందర్శించిన

సబ్ యూనిట్ అధికారి వడ్డబోయిన శ్రీనివాస్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మంగళవారం మానుకోట జిల్లా మున్సిపాలిటీ జగ్జీవన్ రావు కాలనీ సబ్ సెంటర్, బెస్త బజార్ యూ.పి.ఎస్.సి మహబూబాబాద్ నందు నిర్వహించిన వైద్య శిబిరంను ఉద్దేశించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలి, ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, అలాగే మురికి గుంతలలో తిమోపోస్ మరియు బ్లీచింగ్ పౌడర్ వేయించి, అలాగే వైద్య శిబిరం నందు 42 మందిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. జ్వరం వచ్చిన ముగ్గురికి మలేరియా పరీక్షలు నిర్వహించి ల్యాబ్ కు పంపడం జరిగింది అలాగే ఈ సీజన్లో వచ్చే వ్యాధులను అరికట్టాలని కోరినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, ఏఎన్ఎం పద్మావతి, మమత, ఆశా వర్కర్ జనని, వైద్య సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు .

వనపర్తి జిల్లా ఎస్పీ ని కలిసిన మాజీ మంత్రి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఇటీవల వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వనపర్తి ఎస్పి రావుల గిరిధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు శు భాకాంక్షలు తెలిపారు, ఈరోజు ప్రజాప్రతినిధులతో కలసి వారిని ఎస్.పి కి పరిచయం చేస్తూ మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. లక్ష్మిపల్లి గ్రామములో ఇటీవల హత్యకు గురైన బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి విషయములో శ్రద్ధతో విచారణ వేగవంతం చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు,స్పందించిన ఎస్.పి గారు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశామని త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు, గిరిజన రైతులు

బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని వామపక్ష నేతలు సాదుల శ్రీనివాస్, పెరుగు కుమార్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): అసెంబ్లీ సమావేశాల్లో అక్రమ కేసులు ఎత్తివేస్తూ రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలి వామపక్ష నేతలు సాదుల శ్రీనివాస్, పెరుగు కుమార్ డిమాండ్ కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు, గిరిజన రైతులు తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష నేతలు అన్ని వర్గాల ప్రజలు వివిధ పార్టీల నేతలపై ఉద్యమకారులపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని వామపక్షనేతలు సాధన శ్రీనివాస్ పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. సాలార్ తండా గిరిజన రైతుల కోసం పోరాట కేసులో భాగంగా మంగళవారం జిల్లా కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ పెరుగు కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కేసులకు బలై కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులపై గత 10 ఏండ్ల లో పెట్టిన అక్రమ కేసులన్నీ ఎత్తివేస్తూ వెంటనే జీవో పాస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. రాష్ట్రంలో ముఖ్యంగా మహబూబాద్ జిల్లాలో వేలాది మంది ఉద్యమ కారులపై కేసులు ఉండి, చాలామంది జైళ్ళ పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేసులు ఎత్తివేయాలని కోరారు. పోరాట ఫలితంగా సాలార్ తండా రైతులకు ఎకరాకు ఇరవై ఒక్క లక్షల నష్టపరిహారం వచ్చిందన్నారు ఇంకా కొంతమంది గిరిజన రైతులకు నష్టపరిహారం అందలేదని వాటిని వెంటనే కొత్తగా వచ్చిన ప్రభుత్వం అందించి అక్రమ కేసులను ఎత్తివేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేయాలని అన్నారు. కోర్ట్ కేసులో హాజరైన వారిలో రేషపల్లి నవీన్, శివాజీ, భాస్కర్, బాలు, సురేందర్, వెంకన్న, మంగ్యా, జ్యోతి, అమ్ము, హాసిలి, బుజ్జి, అనూష, పురా ఉన్నారు.

రైతులు రుణమాఫీ ని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రెండో విడత రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రైతు వేదికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. మొదటగా హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా ఈరోజు రెండో విడత నిధుల విడుదల లో భాగంగా 1,50,000 లోపు రుణాలు ఉన్న రైతులు అందరికీ తమ ఖాతాల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో రెండో విడత రైతు రుణమాఫీ లో భాగంగా16377 మంది లబ్ధిదారుల కు గాను 137,21,96,477 రూపాయలు ఈ రోజు రైతుల ఖాతా ల లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు తమ ఇల్లు మరియు పొలాలలో నీటి కుంటలు ఏర్పాటుకు ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆ నీటి కుంటల్లో ప్రభుత్వం తరఫున ఉచితంగా అజోల్ల నాచు పెంపకం చేపట్టమన్నారు. నీటి కుంటలో కొర్రమీను చేపలు పెంపకం ప్రయోగాత్మకంగా చేపట్టాలన్నారు. దీని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.రైతులు పశు సంపద సంరక్షణలో భాగంగా పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలకు తిరిగి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పాతూరు గ్రామంలో రైతులు చేపలు పెంపకం చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెం లోని రైతులు బాతులు పెంపకం ద్వారా మంచి లాభాలను గడిస్తున్నారని, దేశంలోని చాలా రాష్ట్రాల్లో రైతులు బాతులు పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులు రుణమాఫీ ద్వారా వచ్చిన డబ్బుతో పొలాన్ని సారవంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో రైతుబిడ్డ అంతర పంటలు చేపలు మరియు బాతులు పెంపకంబ్ తదితర పంటల ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం వ్యవసాయం ద్వారా సంపాదించవచ్చు అని తెలిపారు.రైతులు ధైర్యం చేసి వినూత్న పంటల వైపు అడుగు వేయాలని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీలో ఎటువంటి సమస్య వచ్చినా బ్యాంకర్లు ఏ ఈ ఓ కు తెలియజేయాలని వారు వెంటనే సమస్యను జిల్లా కార్యాలయానికి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వినియోగించుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతులకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం మరియు అధికారులు అన్నివేళలా సిద్ధంగాఉంటారని తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ రెండో విడత నిధులు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన రైతులకు కలెక్టర్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్ఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార అధికారి ఖుర్షిద్,కెవికె శాస్త్రవేత్త లక్ష్మీనారాయణమ్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి యాజమాన్యం లాభాల వాటను వెంటనే ప్రకటించి 35% కార్మికులకు పేమెంట్ చేయాలి

ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య ,సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: సింగరేణి యాజమాన్యానికి కొన్ని డిమాండ్స్ ప్రతిపాదించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్.

డిమాండ్స్:

1)లాభాల వాటా వెంటనే ప్రకటించాలి. లాభాల్లో 35% కార్మికులకు పేమెంట్ చెయ్యాలి. 2)కోల్ తీయడం ప్రైవేటీకరణ (కాంట్రాక్టింగ్) ఆపివేయ్యాలి. 3)పెండింగ్ లో ఉన్న కొత్త ప్రాజెక్టులను వెంటనే పర్మిషన్ తీసుకొని నడపాలి. 4) ఖాలీగా ఉన్న ప్రమోషన్స్ ను అంతర్గత అభ్యర్థులతో వెంటనే నింపాలి. 5) మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కు ఇస్తున్న ఎల్లో, రెడ్ కార్డ్స్ నిర్ణయాన్ని కంపెనీ ఉపసంహరించుకోవాలి. ఈ రోజు మెయిన్ వర్క్ షాపు, మెయిన్ హాస్పిటల్ లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య, సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్ , కార్పొరేట్ బ్రాంచ్ సెక్రెటరీ రమణ మూర్తి, అసిస్టంట్ బ్రాంచ్ సెక్రెటరీ రాము, వైస్ ప్రసిడెంట్ క్రిష్టాఫర్ ,ఆఫీస్ బేరర్ నితిన్ , కార్యవర్గ సభ్యులు జాన్, నర్సయ్య , అనంత లక్ష్మి , సుధీర్ ప్రణయ్ , పిట్ కమిటి సభ్యులు మొదలగు వారు కార్మికులను కలిసి వివరించడం జరిగింది.

కలెక్టర్ తో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి భేటీ

పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి.!! సాగునీటి కోసం చేసిన ప్రతిపాదనలు యధావిధిగా చేపట్టాలి.!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం లో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ను మాజీమంత్రి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిదులతో కలసి నియోజకవర్గంలో వివిధ మండలాలలో జిల్లా కేంద్రములో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు మంజూరి ఉండి ఆగిపోయాయని ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు ,ముఖ్యంగా రైతుల విస్తృత ప్రయోజనాలకోసం చేపట్టినసాగునీటి సంబంధించి పెండింగ్ పనులు ఎటువంటి మార్పులు లేకుండా యధావిధిగా చేపట్టాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.గణపూర్ మరియు బుద్దారం చెరువులను ప్రత్యేక జి.ఓ ద్వారా 3500నుండి 5000వేల ఆయకట్టుకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదనలు చేసి పనులు చేపట్టడం జరిగింది.నేటి ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేస్తూ పనులు కొనసాగిస్తున్నారు దాన్ని వల్ల వేలాది రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది కాబట్టి గత ప్రతిపాదనల ప్రకారమే నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడిమాడ రిజర్వాయర్ పూర్తి చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కర్నే తాండా కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతిపాదించిన విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 50కోట్లతో చేపట్టే రామన్నగుట్ట రిజర్వాయర్(డి 8. ఎం.జె 4) కాశీమ్ నగర్, రేమోద్దుల,అంజనగిరి పరిధిలో పనులకు టెండర్ పిలవాలని విజ్ఞప్తి చేశారు.బుర్రవాగు చెక్ డ్యాం నందు భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలి అని విజ్ఞప్తి చేశారు. నాగవరం,రాజానగరం పరిధిలో ఉన్న భూములపై దేవాదాయ శాఖ నిషేధిత జి.ఓ ఎత్తివేయాలని కోరారు. సవాయిగుడెం,నాచనహల్లి మధ్యలో ఉన్న జమ్ముల తాండకు అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలి.కె.ఎల్. ఐ కెనాల్స్ ద్వారా నీళ్ళు వెంటనే విడుదల చేయించేవిధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జె.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం 5కోట్లు మొదటివిడత,రెండో విడత 32కోట్లు మంజూరి వున్నాయి వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి.జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలి.అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు ఉన్నాయి వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి. వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ ప్రారంభించాలి. పాలిటెక్నిక్,నూతనహాస్టల్స్,ప్యాలెస్ ఆధునీకరణ చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి.ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని విజ్ఞప్తి. అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలి.ఎస్.డి.ఎప్ నిధులలో 5కోట్లు మాత్రమే ఖర్చు జరిగింది మిగతా 15కోట్లు నిధులు పనుల కోసం ప్రారంభించాలి.పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలి.టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాలి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెజైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి.33/11కె.వి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి. డ్రైనేజీలు,పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలి. రోడ్లవిస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలని పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి.అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలి పై అభివృద్ధి పనులు గూర్చి వివరించారు.ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ గారి దృష్టికితీసుకువచ్చారు.సావధానంగా విన్న కలెక్టర్ గారు గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, గ్రంధాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య,మాజీ జెడ్.పి.టి.సి లు సామ్యనాయక్, రఘుపత్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రెస్వామి,మాజీ మార్కెట్ చైర్మెన్ లక్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,జగన్నాథం నాయుడు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ ఎం.పి.పి సేనాపతి, తిరుపతయ్య,పృథ్వి రాజ్,రైతు సమితి నాయకులు గౌడ నాయక్, దెవర్ల.నరసింహ, చంద్రశేఖర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులుమాణిక్యం,రాళ్ళ.కృష్ణయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,నయ్యద్.జమేల్,నూర్యవంశవు.గిరిజోహేబ్ హుస్సేన్,చిట్యాల.రాము, ముద్దుసర్,పాల్గొన్నారు.

మానుకోట మున్సిపాలిటీకి కెసిఆర్ నిధుల మొండి చెయ్యి

గుంతలు బొందలు, బురదమయమైన రోడ్లను పునరుద్ధరన చేపట్టాలని కమిషనర్ కు వినతి... సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి

మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ నాడు కెసిఆర్ ప్రభుత్వం నిధులు ఇవ్వలే మాటల, అంకెల గారడి చూపించి , మానుకోట మున్సిపాలిటీ తీవ్ర జాప్యం చేసి మొండి చేయి చూపించి, 50 కోట్లు ఇస్తామని జీవోలు ఇచ్చి నిధులు ఇవ్వలేదు. మహబూబాబాద్ మానుకోట పరిధిలో మొత్తం 36 వార్డుల్లో 450 చోట్ల అభివృద్ధి పనులు 50 కోట్ల నిధులు వస్తాయని అంచనా వేసి నిధులు రాక అభివృద్ధి పడకేసిందన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు, 36 వార్డుల్లో ప్రధాన రోడ్లు రహదారుల్లో గుంతలు బొందలు ఏర్పడి వాటిలో నీరు నిలిచి బురదమయంగా మారి ప్రజల రవాణాకు రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి అన్నారు,

ప్రధాన రోడ్లలో ముఖ్యంగా స్కూల్ విద్యార్థుల ఆటోలు, బస్సులు ఈ బురదమయమైన రోడ్ల నుండే వెళుతున్నాయని, ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. కావున ముందే పసికట్టి గుంతలు పడ్డ రోడ్లు అభివృద్ధికి మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాలని, వెంటనే వార్డులకు నిధులు కేటాయించి రోడ్లను పునరుద్దరణ పనులు తక్షణమే చేపట్టి మరమ్మత్తులు నిర్వహించాలని, పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు, వర్షానికి దెబ్బతిన్న గుంతలు బొందలలో రెడిమిక్స్ లేదా మొరం పోయుటకు ప్రతి వార్డుకు కనీసం ఒక లక్ష రూపాయలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్, మేనేజర్ లకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, నక్క నాగార్జున, మున్సిపాలిటీ సిపిఐ నాయకులు పాల్గొన్నారు

అమ్మ నీకు వందనాలు!!

డాక్టర్ల నిర్లక్ష్యానికి నిండు గర్భవతు మృతి గౌతమ్ న్యూస్ కు స్పందన

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యానికి నిండు గర్భవతి మృతి చెందిన సంఘటన పైన గౌతం న్యూస్ దినపత్రికల్లో ప్రత్యేక కథనం ప్రచురించిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్రాలలోని ప్రధాన దినపత్రికల తో పాటు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా బాధితురాలి స్వగ్రామం చేరుకొని పూర్తిస్థాయిలో విచారణ చేశారు, శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన పుష్పలత 20 సంవత్సరాలు అనే నాలో మాసాల గర్భిణీ మహిళా పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా అక్కడ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఆమె అక్కడికక్కడ చనిపోయినప్పటికీ డాక్టర్లు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి వెంటనే చనిపోయిన శవాన్ని కర్నూలుకు తీసుకువెళ్లాలని చెప్పి వెంటనే అంబులెన్సులో కర్నూలుకు తరలించారు, అక్కడికి వెళ్లిన తర్వాత గర్భిణీ స్త్రీ పుష్పలత అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు, ఈ సంఘటన పట్ల సంబంధిత పోలీసులు, ప్రజా సంఘాల నాయకులు, ఏ ఒక్కరు కూడా ఆమె జరిగిన అన్యాయం పైన స్పందించకపోవడం మూలంగా గర్భిణీ స్త్రీ పుష్పలత శవానికి నాలుగు లక్షల ఎక్స్రేషియా ఇప్పించి చేతులు దులుపుకోవడం పట్ల గౌతమ్ న్యూస్ దినపత్రిక జరిగిన విషయాలను కూసగుచ్చినట్లు బయట పెట్టడంతో జిల్లాలోని అధికారులు రాష్ట్ర స్థాయిలోని మీడియా ప్రతినిధులు మృతి చెందిన గర్భిణీ స్త్రీ నివాసానికి చేరుకొని విచారణ చేపట్టారు, ఈ విషయం పట్ల ఆ గ్రామ ప్రజలు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు గౌతమ్ న్యూస్ రాష్ట్ర నెట్వర్క్ ఇంచార్జి కి ధన్యవాదాలు తెలిపారు,

రెండో విడత రుణమాఫీ వర్చువల్ కార్యక్రమంలో మానుకోట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): రైతు రుణమాఫీ రెండవ విడత (లక్ష నుండి లక్ష యాభై వేలు) కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్, మిగతా ఎమ్మెల్యే లు కలిసి హైదరాబాద్ నుండి వర్చువల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత వ్యవసాయ, సహకార, శాఖ, బ్యాంకు అధికారులు, రైతు ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం ద్వారా జిల్లాలోనీ (18)మండలాల (16611) మంది రైతు కుటుంబాలకు రూపాయలు, 178 కోట్ల 39 లక్షల 509 వేల నిధులు మంజూరు అయ్యాయని, లక్ష నుండి లక్ష యాభై వేల లోపు ఋణలు ఉన్న రైతులకు ఈ రుణమాఫీ వర్తిస్తుందన్నారు, నేరుగా రైతుల ఖాతాలలో జమ అయ్యేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని బ్యాంకర్లు, వ్యవసాయ సహకార శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు నరసింహారావు, ఆర్డీఓ అలివేలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, వివిధ సొసైటీల ఛైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

లక్షన్నర రుణమాఫీ అయిన రైతుల ఇండ్లలో ఇవాళ పండుగ రోజు

పెద్దగాని రమేష్ గౌడ్

నెల్లికుదురు (గౌతమ్ న్యూస్): రైతు రుణమాఫీతో తన జన్మధన్యం అయిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్ర మంతా రుణాల మాఫీతో పండగ వాతావరణం నెలకొంది అని తెలియజేసిన లక్షన్నర రూపాయల వరకు రుణాలను మాఫీ చేసిన రేవంత్ రెడ్డి ఓట్ల కోసమో. ఎన్నికల కోసమో రైతు రుణమాఫీ చేయడం లేదని తెలిపారు. ఒకేసారి రైతుల కోసం 31వేల కోట్లు బ్యాంకులకు చెల్లించిన రికార్డు తమ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ రెండు నెలలు చరిత్రలో నిలిచి పోతాయని తెలియజేయడం జరిగింది. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశారు. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం అన్నారు.

పెద్దపూర్ పాఠశాలలో మరణించిన రాజారావు ఘనదీత్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వారి కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలి

జేడి.సుమన్,అధ్యక్షులు,జనహితం స్వచ్ఛంద సంస్థ.

మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): ఇటీవల పెద్దపూరు పాఠశాలలో చనిపోయిన రాజారపు ఘనదీత్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబానికి వెంటనే 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జె.డి సుమన్ తెలిపారు.గురుకులంలో సీటు వచ్చింది అంటే తమ కొడుకు ప్రయోజకుడు అవుతాడని ఎన్నో ఆశలతో కలలు కన్న తల్లిదండ్రులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నప్పటి నుండి చురుగ్గా ఉంటూ,చదువులో రాణిస్తున్న కొడుకు ఆకస్మాత్తుగా చనిపోవడం చూసి తల్లితండ్రులు తట్టుకోలేక పోతున్నారనీ ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని,ఆ కుటుంబానికి భరోసాగా ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులకు డిప్యూటేషన్ లను కల్పించకూడదు

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ డిమాండ్

భూక్య బాలాజీ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి

మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన ఎల్ ఎస్ పి ఎస్ జిల్లా నాయకులు. జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో దాదాపుగా 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులు ఆశ్రమ పాఠశాలల ద్వారా హాస్టల్ ల ద్వారా పేద పిల్లల నోరు కొట్టి డిడి మరియు జిల్లా కార్యాలయంలో పనిచేసే డిడి అనుచరుడైన ఒక ఉద్యోగి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. అందువలన వారిని ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. కానీ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులు జిల్లా కార్యాలయాన్ని వదిలిపెట్టడాన్ని వారి మనసు ఒప్పుకోవడం లేదు. ఇంకా అవినీతి, అక్రమాలకు పాల్పడి కావాల్సినంత దోచుకోవచ్చు అనే ఆలోచనతో డిప్యూటేషన్ ల పేరుతో అదే జిల్లా కార్యాలయంలో ఉద్యోగం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కావున పేద పిల్లల కడుపు కొట్టి సంపాదించిన అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులకు డిప్యూటేషన్ లు కల్పించకుండా వారికి ఎక్కడైతే ట్రాన్స్ఫర్ అయిందో అక్కడికే వెళ్లి ఉద్యోగం చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకొని జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ కార్యాలయాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, రాంబాబు నాయక్, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు ఇరవై సంవత్సరాల జైలు శిక్ష

ఒకేసారి నిందితులకు రెండు లక్షల రూపాయల జరిమాన, జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు వెలువరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో లింగాల నుండి డోర్నకల్ వైపు వస్తున్న ట్రాక్టర్ ఆపి తనికి చేస్తుండగా డ్రైవర్ పక్కన కూర్చున్న వ్యక్తి, పారిపోవడానికి ప్రయత్నించిన వారిని పట్టుకొని విచారించగా ట్రాక్టర్ ట్రాలి కింద భాగంలో తొట్టి కింద అమర్చిన 150 గంజాయి ప్యాకెట్లు సుమారు (300 కేజీల గంజాయి వాటి వెలువ 30 లక్షలు)స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని డోర్నకల్ పోలీసులు పరిశీలించిన పిదప (ఎఫ్ఐఆర్ నెంబర్ :66/2022) ఎన్.డి.పి.ఎస్ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, తండ ధర్మారం తండాకు చెందిన బానోత్ కిరణ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన బాధవత్ సూర్య అనే ఇద్దరు నిందితులకు ఇరవై సంవత్సరాల జైలు శిక్ష రెండు లక్షల రూపాయల జరిమాన, జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్. శిక్ష విధించినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు, కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇట్టి కన్విక్షన్ రావడంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన అప్పటి సిఐ శ్రీనివాస్ నాయక్ ను అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

ప్రజాసంక్షేమ పథకాలను చూసి ఎక్కడెక్కడో మండుతోందా...!

రైతు ఋణమాఫీ పూర్తయింది, ఇగ బీఆర్ఎస్ కు బర్నాల్ రాసుకునుడే మిగిలింది

శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మహబూబాబాద్

మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): సంపూర్ణ రైతు రుణమాఫీ అయింది. ఈగ కేసీఆర్ కు బర్నాల్ రాసుకునుడే మిగిలిందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా రైతు ఋణమాఫీ సందర్భంగా రైతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ళపాటు స్కాములతో తెలంగాణను దోచుకున్న బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను చూసి ఎక్కడెక్కడో మండుతోందని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు %ఉ% టీమ్ సభ్యులు వచ్చే ఐదేండ్లూ బర్నాల్ రాసుకుంట నోటికి తాళం వేసుకోవాల్సిందేనని ఎద్దేవాచేశారు. మిగులు బడ్జెట్తో మొదలైన తెలంగాణ ప్రస్థానం బీఆరెస్ పాలనలో అప్పుల కుంపటిగా మారిందని ఆగ్రహం వెళ్లగక్కారు. ఎన్ని ఇబ్బందులు వున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండులక్షల రైతు ఋణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపాడని కొనియాడారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో ప్రాజెక్టుల్లో స్కామ్, కరంటులో స్కామ్ ఆఖరికి గొర్ల స్కీమ్ లోను స్కామ్ చేసి ప్రజల బ్రతుకుల్ని స్కామ్ చేశారని దుయ్యబట్టారు. చేసిన తప్పులను దాచుకొని ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగడం బీఆరెస్ దివాలకోరు తనానికి నిదర్శనమన్నారు. కెసిఆర్ అండ్ టీమ్ సభ్యులకు తెలిసిందల్లా దోచుకోవడం దాచుకోవడమే కాకుండా బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా జిఎస్టీ నిధుల స్కామ్ లో దోషిగా నిలవడం అవినీతికి పరాకాష్ట అని, పదేండ్లలో వారు చేసిన తప్పులకు త్వరలో శ్రీకృష్ణ జన్మ స్థానానికి పొవ్వుడు ఖాయమన్నారు. ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్ తో తెలంగాణ పరువును ఢిల్లీ నడిబజార్లో నిలబెట్టిందని వాపోయారు. ఏదేమైనా దొంగే దొంగ అన్నట్లుగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు %ఉ% టీమ్ సభ్యుల వైఖరి ఉందన్నారు. వారెన్ని కుట్రలు పన్నినా, లబలబ మొత్తుకున్నా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన నిరాటంకంగా కొనసాగుతుందని, త్వరలో స్థానిక ఎన్నికలు వస్తున్న దృష్ట్యా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై ప్రజలవద్దకు వెళ్లి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాముల నాయక్, బొమ్మరాజు కుమారస్వామి, రామిశెట్టి ఉప్పలయ్య, రామరాజు బుచ్చయ్య, గుగులోత్ హుస్సేన్, మాలోత్ భావ్ సింగ్, భూక్య బాసు, మాలోత్ రాజు, బోడ వీరన్న, గుగులోత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ చేసిన

క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అదనపు డిస్ట్రిక్ట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ షెఫర్డ్ సికింద్రాబాద్ బాద్యులు డాక్టర్ లయన్ సురేష్, డాక్టర్ లయన్ రెడ్యా నాయక్, సభ్యులు పరకాల రవీందర్ రెడ్డి, జనరల్ ఆస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ బి.జగదీశ్వర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థినులు ఫోరిక్ యాసిడ్ లేమి సమస్యలతో రక్త హీనతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి అని సూచించారు. నిత్యం పాలు, సీజన్ వారిగా లభించే పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, మాంసాహారం తినడం ద్వారా అన్ని సమస్యలను ఎదుర్కొనగలుగుతారని వివరించారు. కంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. మన తల్లి తండ్రుల కన్న కలలు నెరవేరేలా శ్రద్ధగా చదవాలి. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదల ప్రతి ఒక్కరిలో పెంపొందాలన్నారు. బాలికలు అన్ని విషయాలపై అవగాహన అవసరం అన్నారు. రక్త, నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 400 మంది విద్యార్థినులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కె.గిరిజ, ఈ.శ్రీవాణీ, కె.వసంత, జి.సునీత, టీ.పద్మావతి, ఎం.వీణా, జి.స్వాతి, రంజాన్ అలి, జి.సంజీవ, ఆర్. విజయ్ కుమార్, మమత, విజయలక్ష్మి, సుచిత్ర, సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

గుండెపూడి మీదిగా సూర్యాపేట బస్సు నడపాలి..!

-సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు వినతి



మరిపెడ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామం మీదుగా మహబూబాబాద్ టు సూర్యాపేట వరకు ఆర్టీసీ బస్సును నడపాలని సిపిఎం గ్రామ శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం మహబూబాబాద్ లోని ఆర్టీసీ డిపో మేనేజర్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నాయకులు గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ మహబూబాబాద్ టు సూర్యపేట వయ గుండెపుడి, బురహాన్ పురం గ్రామాల మీదుగా గతంలో ఆర్టీసీ బస్సు నడిచేదని, ఈ బస్సు రద్దు చేయడంతో విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, ఈ బస్సు నడిపించాలని దీంతో కాలేజీ స్కూలుకు వెళ్లే విద్యార్థులకు, ప్రయాణికులకు ఇబ్బందులేకుంట ఉంటుందని వారు వివరించారు.

సర్వే చేసిన అనంతరం బస్సు నడుపుతామని డిపో మేనేజర్ వర్క్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు ఎస్.కె షరీఫ్, తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం అధ్యక్షులు కు మోకుదెబ్బ నాయకుల ఘన నివాళులు

నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట మండలం ద్వారక పేట, సర్వాపురం గౌడ సంఘము మాజీ అధ్యక్షులు విలసాగరం సుదర్శన్ గౌడ్ అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు. మంగళవారం కీశే. సుదర్శన్ గౌడ్ పార్థివ దేహంపై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్,చెన్నారావు పేట మండలం అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మండలం కార్యదర్శి గంధసిరి సాంబరాజు గౌడ్, నర్సంపేట మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ విలసారపు నరేందర్ గౌడ్, డీలర్ కొయ్యేడి సంపత్ గౌడ్, పులి తిరుపతి గౌడ్, గిరగాని దుర్గేష్ గౌడ్ ఊడ్గుల సునీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి: మోదీ

న్యూఢిల్లి (గౌతమ్ న్యూస్): త్వరలోనే ఆగస్టు 15 రానున్న నేపథ్యంలో దీని గురించి మోదీ ప్రస్తావించారు. గత కొన్నేళ్లుగా దేశంలో ప్రతి ఒక్కరిలోనూ దేశ పెరుగుతోందన్నారు. గతేడాది మాదిరిగానే ఈ సంవత్సరం ఆగస్టు 15 కూడా ఘనంగా నిర్వహించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ పేరుతో ఈసారి ఆగస్టు 15న కూడా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకంతో సెల్ఫీనిhttp://hargartiranga.com వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

33వ సారి ఓ నెగిటివ్ రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్ కూరకుల నవీన్ కుమార్

వరంగల్ (గౌతమ్ న్యూస్): గోవిందరాజుల గుట్ట , గిర్మాజిపేట్ , వరంగల్ జిల్లాకు చెందిన కూరకుల కీ.శే వెంకటలక్ష్మి - కీ.శే జయపల్ దంపతుల కుమారుడు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ " కూరకుల నవీన్ కుమార్ ". నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న భూపాలపల్లికి చెందిన ప్రశాంత్ కు అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరం ఉండగా , ఓ నెగిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతూ కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్ రాజు) ను సంప్రదించగా , వెంటనే ఓ నెగిటివ్ రక్తదాత వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ " కూరకుల నవీన్ కుమార్ " కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి , మదర్ బ్లడ్ సెంటర్ వరంగల్ కు వెళ్ళి 33వ సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్ " కూరకుల నవీన్ కుమార్ " ను బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , తూనం రాము , బిటుకూరి యాకయ్య లు అభినందించడం జరిగింది.

ఏపీకి ఇచ్చిన రూ. 15 వేల కోట్లు గ్రాంట్ కాదు అప్పు..

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాకముందే చంద్రబాబు యూటర్న్ లు మొదలు పెట్టారు అని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఒకటి రెండు కాదు అనేక విషయాల్లో యూటర్న్ తీసుకున్నారు.. చంద్రబాబు అబద్ధంలో పుట్టి అబద్ధంలోనే జీవిస్తూ ఉంటాడు.. కేంద్రం రూ. 15 వేల కోట్లు గ్రాంట్ అని చంద్రబాబు చెప్పారు.. అయితే అదంతా అప్పే.. కేంద్రం ఇప్పిస్తుంది అనేది వాస్తవం అని ఆయన పేర్కొన్నారు. ఫించన్ కూడా రానున్న రోజుల్లో చాలా మందికి అనర్హుల పేరిట ఏరి వేస్తారు.. సూపర్ సిక్స్ కాదు సూపర్ చీటింగ్ అని ముందే చెప్పాం.. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు అమలు అంటే భయం వేస్తోంది అంటున్నారు.. ఇలాంటి మాటలు చెబుతున్న చంద్రబాబు మొహం చూస్తే ప్రజలకు రోత పుడుతోంది అని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. ఇక, వైఎస్ జగన్ తెచ్చిన భూముల రీ- సర్వే వల్ల రైతులకు ఇబ్బందని అది తీసేస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు చెప్పారు అని అంబటి రాంబాబు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల రీ సర్వే ఆపేసి ఎవరైనా ఇబ్బందని చెబితే మాత్రమే సర్వే చేస్తామని సీఎం అంటున్నారు.. ఇంతకీ చంద్రబాబుకు ఇంగిత జ్ఞానం లేకుండా పోయింది.. కేంద్రం తెచ్చిన భూముల రీ సర్వేలో భాగంగా మాత్రమే ఏపీలో భూముల రీ సర్వే జరిగింది అని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మళ్ళీ రీ సర్వేకు ప్రభుత్వం సిద్ధమవుతూ చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారు.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా ఉత్తమమైనది.. ఇది జగన్ ఆలోచన కాదు కేంద్రంలో ఉన్న నీతి ఆయాగ్ రాష్ట్రాలకి చెబితే వచ్చింది.. రానున్న రోజుల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను చంద్రబాబు కూడా అమలు చేయాల్సి ఉంటుంది.. అయితే మరో పేరుతో మరో రూపంలో చంద్రబాబు తీసుకురాక తప్పదు అని మాజీ మంత్రి అంబటి రాంబాబు వెల్లడించారు. ఇక, అమ్మకు వందనం వచ్చే సంవత్సరం కూడా ఇచ్చే అవకాశం ఉండదని భావిస్తున్నాను అని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. ఇక, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళకు రూ. 1500 ఇచ్చే పథకం వంటి హామీలను తుంగలో తొక్కుతున్నారు.. హామీలు మోసం చేసే వ్యక్తి చంద్రబాబు.. అలాగే, వైసీపీలో నంబర్ టూ అంటూ ఉండరు.. ఆ ప్రశ్నే వైసీపీలో ఉత్పన్నం కాదు.. వైసీపీకి ఏకైక నాయకుడు జగన్ మాత్రమే.. జగన్ వెంటే ఉంటాం..జగన్ చెప్పింది చేయటమే మా పని.. గతంలో అనేక కుట్రలను పార్టీపై చేసినా జగన్ ఛేదించి గెలిచారు అని గుర్తు చేశారు. ఓటమి పాలైనా కూడా పార్టీపై మీ కుట్రలు పని చేయవు.. టీడీపీ పెట్టే తప్పుడు కేసులకు వైసీపీ నేతలు, క్యాడర్ భయ పడదని మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.

రైతన్నలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు

లక్షన్నర రూపాయల వరకు రెండో విడత రుణమాఫీని ఇవాల మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకంగా దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసే దానిలో కేబినెట్ మంత్రిగా భాగస్వామ్యం ఉండడం నా జీవితంలో మరపురాని ఘట్టమన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సహకారంతో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. రైతన్నలంత ఈ రాష్ట్ర అభివృద్ధిలో మరింత పంటల ఉత్పత్తి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి రుణమాఫీ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతన్నలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్.

వయనాడ్ ఘటన.. 600 మంది వలస కార్మికుల ఆచూకీ గల్లంతు

కేరళ వయనాడ్ లో కొండచరియలు విరిగి పడిన ఘటనలో ఇప్పటివరకు 93 మంది మరణించారు. పదుల సంఖ్యలో శిథిలాల కింద చిక్కుకున్నట్లు సమాచారం. ఇక్క ఏకధాటిగా వర్షాలు కురుస్తుండటంతో సహాయక చర్యలు అంతరాయం ఏర్పడుతోంది. ఈ ఘటనలో సహాయక చర్యలు సాగుతున్న కొద్ది ఆందోళనకర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా వయనాడ్ లో 600 మంది వలస కార్మికుల ఆచూకీ గల్లంతయినట్లు తెలిసింది. ఈ క్రమంలో అధికారులు ఆందోళనకు గురవుతున్నారు. స్థానికంగా మొబైల్ నెట్ వర్క్ కూడా దెబ్బతినడం వల్ల సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ముండకై ప్రాంతంలో ఉన్న తేయాకు, కాఫీ, యాలకుల తోటల్లో పనిచేసేందుకు పశ్చిమ బెంగాల్, అస్సాం నుంచి ఇక్కడి హారిసన్ మలయాళీ ప్లాంటేషన్ లిమిటెడ్‌లో పనిచేయడానికి దాదాపు 600 మంది వచ్చారు. వీరంతా ముండకైలోనే నివాసం ఉంటుండగా.. ఈ ఘటన జరిగినప్పటి నుంచి తమ కార్మికుల్లో ఒక్కరిని కూడా సంప్రదించలేకపోయామని తాజాగా ఆ కంపెనీ జనరల్ మేనేజర్ బెనిల్ జోస్స్ చెప్పడంతో అధికారులు షాక్ తిన్నారు. వారి ఆచూకీ కోసం గాలింపు మొదలుపెట్టారు.

నిజమే! అదే కీలకాంశం

శనివారం జరిగిన నిటిఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి 'దేశంలో ప్రగతి సాధనలో పేదరిక నిర్మూలన అత్యంత కీలకాంశం' అని పునరుద్ఘాటించారు. నిజమే అందులో మరో మాటకు తావే లేదు కానీ, దారిద్ర్యాన్ని పారదోలడమంటే ప్రజలకు కూడు, గూడుతోపాటు నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి రావడం. వీటన్నింటిలో ఇప్పటికీ మనవి నేలచూపులే. 2013-23 మధ్య పాతికకోట్ల మంది దుర్భర దారిద్ర్యంలోంచి బయట పడ్డారనే లెక్కలను నిటి ఆయోగ్ గత అక్టోబర్లో వల్లెవేసింది. జనాభాలో పేదల సంఖ్య ఐదు శాతం కంటే తగ్గిందని జబ్బలు చరుచుకుంది. అదే నిజమైతే, మరి 81 కోట్ల మందికి ప్రభుత్వమే ఉచిత రేషన్ ఎందుకు అందించాల్సి వస్తోంది? మోడీ ప్రభుత్వ ప్రకటనలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేదు కాబట్టే గతేడాది ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాల్లో మనకు 111వ స్థానం దక్కింది. ఆ నివేదికపై కేంద్రం ఎన్ని కారాలూ మిరియాలు నూరినా ఆకలి, పౌష్టికాహారంపై పోరాటంలో 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విఫలమైనట్టు ఇదే నిటిఆయోగ్ గతం లోనే కుండ బద్దలుకొట్టింది. ఏదో రేషన్షాపుపై మోడీ సార్ ఫొటో లేదన్న కారణంగా అక్కడ రేషన్ సరఫరా ఆపేసి పేదల కడుపుమాడ్చిన ఈ ప్రభుత్వం 'పేదరిక నిర్మూలన' గురించి మాట్లాడటం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్టు'గానే ఉంది. మనది యువశక్తితో నిండిన దేశమని, దేశ యువతను నైపుణ్యాలు కలిగిన మానవ వనరులుగా మార్చాల్సిన అవసరముందని ప్రధాని చెప్పారు. నైపుణ్యాలు, పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు, ఉద్యోగాలకు అవసరమైన పరిజ్ఞానం ఇప్పుడు చాలా అవసరమన్నారు. అన్ని రాష్ట్రాల సమిష్టికషితో వికసిత్ భారత్-2047 సాధించగలమని తెలిపారు.దీనికి అడ్డుపడుతోందెవరు? దేశంలో ప్రతినెలా 13లక్షల మంది కొత్తగా ఉద్యోగాల కోసం క్యూ కడుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఒక్కో పోస్టుకు వేల సంఖ్యల్లో నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. మొన్నటి ముంబై ఘటనే అందుకు నిదర్శనం. ఇది పెరుగుతున్న నిరుద్యోగభారతాన్ని ప్రతిబింబిస్తోంది. చదివిన చదువుకు ఉద్యోగం లభించక కూటికోసం ఏ చిన్నపనికైనా నిరుద్యోగులు సిద్ధపడటం గమనార్హం. ఈ యువతే రేపటి భారతావనికి సకల సంపదని గొప్పలు పోతూ మరోవైపు ఉపాధి కల్పనకు తూట్లు పొడవడం బాధాకరం. 'అభివద్ధి చెందిన రాష్ట్రాలు అభివద్ధి చెందిన దేశాన్ని తయారు చేస్తాయి' అన్న మోడీ మాటలైయితే మొన్నటి బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎందుకు అధిక మొత్తంలో నిధులు కేటాయించారు? తెలంగాణ కడుపెందుకు మాడ్చారు? మిగతా రాష్ట్రాలకు ఎందుకు ఆస్థాయిలో కేటాయింపులు జరగలేదు. అందరిని సమానంగా చూడాల్సిన కేంద్రప్రభుత్వ చూపులోనే వంకరతనం ఉంటే 'పేదరిక నిర్మూలన' అనే కల కల్లగానే మిగిలిపోతుంది కదా. ప్రజారోగ్య పరిరక్షణ వంటివాటికి ప్రాధాన్యమిస్తూ జనజీవన ప్రమాణాలను మెరుగుపరచడం పాలకుల కర్తవ్యంగా రాజ్యాంగం నిర్దేశిస్తోంది. కానీ, నింగిని తాకుతున్న నిత్యావసరాల ధరల ధాటికి సమతుల ఆహారం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. ఐదేండ్లలోపు చిన్నారుల్లో 35శాతానికి పైగా గిడసబారిపోయారని ఐదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే స్పష్టం చేసింది. 2022-23లో పన్నెండున్నర లక్షల చిన్నారులు బడికి దూరమయ్యారన్న దైన్యాన్ని అధికారిక నివేదికలు కండ్లకు కడుతున్నాయి. సత్యాలను, వాస్తవాలను కప్పిపుచ్చటమే పాలకుల లక్షణంగా కనబడుతున్నది. అయితే సత్యాలు బయటికి రాకమానవు. వందేండ్లలో ఒకసారి వచ్చే మహమ్మారిని ఓడించామని గొప్పలు చెప్పుకున్న ప్రధాని ప్రభుత్వాసుపత్రుల్లో మగ్యమైన కనీస వసతుల గురించి ఒక్కమాటైనా మాట్లాడలేదు. ఖరీదైన ప్రయివేటు వైద్యం దెబ్బకు ఏటా ఆరుకోట్ల కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయన్న వాస్తవాన్ని వివిధ అధ్యయనాలు తేటతెల్లం చేస్తుంటే జనారోగ్యానికి భరోసాగా నిలవాల్సిన ప్రధాని ఆ ఊసే ఎత్తలేదు. నేటికీ సగానికిపైగా మన జనాభాకు వ్యవసాయమే జీవనాధారం. తడిసిమోపెడవుతున్న పెట్టుబడి ఖర్చులకు తోడు సరైన మద్దతు ధరలు దక్కక అన్నదాతలెందరో ఉరికొయ్యలకు వేలాడుతున్నారు. నైపుణ్యాల లేమితో యువతీ యువకులు చాలామంది ఉద్యోగాల వేటలో విఫలమవు తున్నారు. ఈ సమస్యలేవీ తీరకుండా ఆర్థిక వ్యవస్థ ఎన్ని లక్షల కోట్ల రూపాయల స్థాయికి ఎగబాకితే ప్రయోజన మేంటి? అభివద్ధి అంటే ఆర్థికంగానే కాదు, సామాజికంగానూ ముందడుగు వేయడం! కుల, మత, లింగపరమైన వివక్షలకు అడ్డుకట్ట వేయకపోతే మనం ఎన్నటికీ అభివద్ధి చెందిన దేశం కాలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విషయాన్ని గుర్తెరిగిననాడే మానవాభివద్ధిలో వెనకబడిన దేశసమగ్ర వికాసం వేగవంతమవుతుంది.

ఢిల్లీ సివిల్స్ కోచింగ్ సెంటర్ ఘటనపై పార్లమెంటు దిగ్భ్రాంతి



శిక్షణ వ్యాపారమైపోయింది : రాజ్యసభ చైర్మెన్న్యూఢిల్లీ: ఢిల్లీలోని రావూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్లోకి వచ్చిన వరదతో ముగ్గురు అభ్యర్థులు మరణించిన ఘటనపై పార్లమెంటు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సోమవారం రాజ్యసభలో ఈ ఘటనపై చర్చ జరగ్గా, లోక్సభలో వివిధ పార్టీల సభ్యులు ఇదే అంశంపై మాట్లాడారు. లోక్సభలో ఈ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు వాయిదా తీర్మాన నోటీసులు ఇవ్వగా, వాటిని స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. లోక్సభలో ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్ సెల్లార్లో నీళ్లు నిండి ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. 'సరైన ప్లానింగ్ లేని ఇలాంటి భవనాలకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం కచ్చితంగా సంబంధిత అధికారుల బాధ్యతారాహిత్యం. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది..? ప్రభుత్వంపై లేదా..? మరి బాధ్యులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏం చేస్తుంది..?' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. ఇది కేవలం ఒక అక్రమ కట్టడానికి సంబంధించిన సమస్య కాదని, ఇలాంటి అక్రమ కట్టడాలు ఢిల్లీలో ఎన్నో ఉన్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్లో అక్రమ కట్టడాల పేరుతో బీజేపీ సర్కారు ఎన్నో బిల్డింగులను బుల్డోజర్లు పెట్టి కూల్చివేయించిందని, మరి ఢిల్లీలో కూడా అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు కేంద్ర సర్కారు బుల్డోజర్లను వినియోగిస్తుందా? లేదా..?' అని అఖిలేశ్ యాదవ్ నిలదీశారు. బీజేపీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సివిల్స్ విద్యార్థులు మరణించారని ఆరోపించారు. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని హోంమంత్రిత్వ శాఖను కోరారు. కాంగ్రెస్ నేత శశిథరూర్ మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ

ఘటనపై రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ.. దేశంలో యువ జనాభా భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఒక వ్యాపారంగా మారిపోయిందన్నారు. వార్తా పత్రికలు చదివినప్పుడు ఒకటి లేదా రెండు పేజీల్లో ఈ శిక్షణ సంస్థలకు సంబంధించిన ప్రకటనలే కనిపిస్తాయని అన్నారు. ఈ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో మాట్లాడారు. కోచింగ్ సెంటర్లో జరిగిన ఘటనలో ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం ఉందని, జవాబుదారీతనం నెలకొనేలా చూస్తే ఇలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటం తమ బాధ్యత అని అన్నారు. వైసిపి ఎంపి వి.విజయసాయి రెడ్డి, బిఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర తదితరులు మాట్లాడారు.

హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలి : జాన్ బ్రిట్టాస్

ఢిల్లీలో గందరగోళం, విషాదాలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వాలే ప్రధాన కారణమని సీపీఐ(ఎం) జాన్ బ్రిట్టాస్ అన్నారు. ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీతో సహా అన్ని ఏజెన్సీలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయని అన్నారు. వందలాది శిక్షణ కేంద్రాల్లో కేవలం 67 కేంద్రాలకు మాత్రమే ఎన్ఒసి ఉందని, ఢిల్లీకి నిజమైన 'అధికారం' హోంమంత్రి అమిత్ షాదేనని పేర్కొన్నారు. బిల్లు ద్వారా ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కేంద్రం లాక్కుందని విమర్శించారు. జవాబుదారీతనం లేకుండా కేంద్రం అధికారాన్ని లాక్కుంటోందని పేర్కొన్నారు. ఢిల్లీ దుర్ఘటనపై అమిత్ షా సమాధానం చెప్పాలన్నారు. దేశంలోని శిక్షణా కేంద్రాలు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసి, బీజేపీకి అధిక మొత్తంలో ఇస్తున్నాయని విమర్శించారు. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుందని అన్నారు. రాష్ట్ర సబ్జెక్టుగా ఉన్న విద్యను అత్యవసర పరిస్థితిలో ఉమ్మడి జాబితాలో చేర్చారని, ఎమర్జెన్సీకి బిజెపి వ్యతిరేకమైతే,విద్యపై పూర్తి అధికారాన్ని రాష్ట్రాలకు తిరిగి ఇవ్వాలని బ్రిట్టాస్ చెప్పారు

పెద్ద ప్రమాదం జరిగే అవకాశమున్నది : మరణాలకు' నెల ముందే.. ఎంసీడీకి యూపీఎస్సీ అభ్యర్థి ఫిర్యాదు- ఆ తర్వాత మరో రెండు సార్లు రిమైండర్లు కూడా.. అయినా పట్టించుకోని ఢిల్లీ మున్సిపల్ అధికారులు

అక్రమంగా బేస్మెంట్లో కోచింగ్

న్యూఢిల్లీ: ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీడీ) నిర్లక్ష్యం ముగ్గురు విద్యార్థుల నిండు ప్రాణాలు బలి కావటానికి కారణమైంది. ఓల్డ్ రాజిందర్ నగర్లోని రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్లో వరదతో గ్రౌండ్ ఫ్లోర్ నిండిపోవటం, అందులో చిక్కి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం విదితమే. అయితే, ఈ ప్రమాదానికి దాదాపు నెల రోజుల ముందే యూపీఎస్సీ అభ్యర్థి ఒకరు ఎంసీడీని అప్రమత్తం చేశారు. బేస్మెంట్ను అక్రమంగా ఉపయోగించటంపై ఫిర్యాదు చేశాడు. సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడైన కిషోర్ సింగ్ కుష్వా.. గతనెల 26న కోచింగ్ సెంటర్పై ఫిర్యాదు చేశాడు. ఈనెల 15, 22 తేదీలలో పౌర సంస్థకు రిమైండర్లు అందాయి. 'అనుమతి లేనప్పటికీ..వారు (కోచింగ్ సెంటర్) ఎన్ఓసీ లేకుండా బేస్మెంట్లో తరగతి గదిని నడుపుతున్నారు. పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇది విద్యార్థులు, సిబ్బంది జీవితాలను ప్రభావితం చేస్తుంది. పెద్ద ప్రమాదం జరిగే అవకాశమున్నది. పెద్ద యూపీఎస్సీ కోచింగ్ ఇన్స్టిట్యూట్లు చట్టవిరుద్ధమైన ప్రదేశాల్లో విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి తరగతులు నిర్వహిస్తున్నాయి' అని కుష్వా తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈనెల 15న రిమైండర్లో 'సార్, ఇది చాలా ముఖ్యమైన, అత్యవసర సమస్య. కఠిన చర్యలు తీసుకోండి' అని రాశారు. విద్యార్థులు వరదలో మునిగి చనిపోవటానికి ఐదు రోజుల ముందు తన రెండో రిమైండర్లో కుష్వా.. అధికార యంత్రాంగం జోక్యాన్ని కోరాడు. 'సార్ దయచేసి చర్య తీసుకోండి. ఇది విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్య' అని వివరించాడు. అయితే ఆ తర్వాత రోజుల్లో ఆయన ఫిర్యాదుపై అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. కాగా, ఆన్లైన్లో ఆయన ఫిర్యాదు ప్రస్తుత స్థితి 'ప్రాసెస్లో ఉన్నది' అని కనిపించటం గమనార్హం. కాగా, కుష్వా ఫిర్యాదుపై ఢిల్లీ మున్సిపల్ అధికారులు స్పందించి ఉంటే ముగ్గురు విద్యార్థుల విలువైన ప్రాణాలు పోయేవి కావని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోచింగ్ సెంటర్లపై అధికారుల చర్యలు

విషాదం జరిగిన ఒక రోజు తర్వాత కోచింగ్ సెంటర్లపై అధికారులు చర్యలు తీసుకోవటం ప్రారంభించారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ ఆదివారం నాడు రాజిందర్ నగర్, సమీప ప్రాంతాల్లోని 13 కోచింగ్ సెంటర్ల బేస్మెంట్లను ఎంసీడీ మూసివేసింది. ఇందులో రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ కూడా ఉన్నది. బేస్మెంట్లలో ఏవైనా వాణిజ్య కార్యకలాపాలు చట్టవిరుద్ధమనీ, స్టోరింగ్, పార్కింగ్కు మాత్రమే అనుమతించబడతాయని ఎంసీడీ అధికారులు తెలిపారు. రౌస్ స్టడీ సర్కిల్ నడుస్తున్న భవనానికి సంబంధించిన ఆగస్ట్ 9, 2021 నాటి పూర్తి ప్రమాణ పత్రం ప్రకారం.. బేస్మెంట్లో రెండు మెట్లు, రెండు లిఫ్టులు, రెండు లిఫ్ట్ లాబీలు, పార్కింగ్ బే, కార్ లిఫ్ట్, గృహ నిల్వకు మాత్రమే అనుమతున్నదని పేర్కొన్నది. కాగా, బేస్మెంట్లో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని మేయర్ షెల్లీ ఒబెరారు ఆదివారం ఆదేశించారు.అధికారిక ఆప్ ఎంసీడీ ఇన్చార్జి, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్ సైతం బేస్మెంట్లలో కూడా వాణిజ్య కార్యకలాపాలను ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. ఆప్లో చేరటానికి ముందు ఢిల్లీలో సివిల్ సర్వీసెస్ పరీక్షకు దుర్గేశ్ పాఠక్ సిద్ధమయ్యారు. 'కేవలం రాజిందర్ నగర్లోనే కాదు%ొ% ఢిల్లీలోని అనేక ఇతర ప్రాంతాలలో, కోచింగ్ ఇన్స్టిట్యూట్లు వాణిజ్య కార్యకలాపాల కోసం బేస్మెంట్లను ఉపయోగిస్తున్నాయి. పిల్లలు బేస్మెంట్లలో ఎందుకు చదువుతున్నారు? ఇవి నేరపూరిత చర్యలు. దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని దుర్గేశ్ పాఠక్ అన్నారు. ఇలాంటి కార్యకలాపాలను గుర్తించకపోతే ఢిల్లీ మొత్తం నాశనమవుతుందని చెప్పారు.కాగా, ఢిల్లీలో 1,000కి పైగా కోచింగ్ సెంటర్లున్నాయని అంచనా. వందలాది ఇన్స్టిట్యూట్ల

88కు చేరిన మృతుల సంఖ్య..
రెండు రోజులు సంతాప దినాలు ప్రకటించిన ప్రభుత్వం

వయనాడ్‌లో రుతుపవన వర్షాల కారణంగా సంభవించిన పలు కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకూ దాదాపు 88 మంది మరణించారు. 116 మంది తీవ్ర గాయాలతో ఉన్న వారిని రెస్క్యూ టీం కాపాడారు. మరోవైపు.. రాష్ట్ర ప్రభుత్వం జూలై 30, 31న రెండు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. అంతేకాకుండా.. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, వేడుకలను వాయిదా వేసింది. ఈ ప్రమాదంలో వందలాది మంది మట్టి, శిథిలాల కింద చిక్కుకుపోయారు. వదుల సంఖ్యలో మృతదేహాలను 30 కిలోమీటర్ల అవతల ఉన్న చలయార్ నదిలో తేలియాడుతుండగా పోలీసులు గుర్తించారు. ముండకై తేయాకు పరిశ్రమ పనిచేస్తున్న ఆరు వందల మంది కార్మికులు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కోసం అధికారులు గాలిస్తున్నారు. ఇప్పటి దాక కార్మికుల జాడ తెలియలేదు. వరదల ధాటికి సెల్ ఫోన్ టవర్స్ కొట్టుకొని పోవడంతో వారు ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది. అస్సాం, పశ్చిమబెంగాల్ నుండి వచ్చి తేయాకు తేటలో వారు పనిచేస్తున్నారు. వరదలకు టీ ఎస్టేట్ పూర్తిగా కొట్టుకుని పోయింది. కాగా.. ఇప్పటి వరకు 146 మందిని రెస్క్యూ టీం కాపాడింది. నాలుగు గ్రామాల్లో దాదాపు 1200 వరకు రాళ్ళ కింద చిక్కుకుని ఉంటారని అధికారులు భావిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన జనాలను బయటకు తీసుకురావడానికి ఎన్‌డిఆర్‌ఎఫ్‌తో సహా పలు ఏజెన్సీలు, సైన్యం సహాయక చర్యలు చేపట్టాయి. మరోవైపు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది.

జార్ఖండ్ రైలు ప్రమాద ఘటనలో ఇద్దరు మృతి..
రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా

జార్ఖండ్ లోని బారాబంబో రైల్వే స్టేషన్ సమీపంలో తెల్లవారుజామున 3.45 గంటల సమయంలో హౌరా- ముంబై మెయిల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో.. మూడు బోగీలు చెల్లాచెదురై పక్కనే ఉన్న మరో ట్రాక్‌పై పడిపోయాయి. అయితే.. అదే ట్రాక్ పై వచ్చిన హౌరా-ముంబై రైలు ఆ బోగీలను ఢీకొట్టగా మొత్తం 18 ప్యాసింజర్ ట్రైన్ బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరోవైపు.. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు నిర్వహించారు. ఈ ప్రమాదంలో.. మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు, తీవ్రగాయాలైన వారికి రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారాన్ని రైల్వేశాఖ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఇటీవల వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. సోమవారం బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. బీహార్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు బీహార్ నుండి ఢిల్లీకి వెళుతుండగా దాని కప్లింగ్ లింక్ తెగిపోయింది. కొద్దిసేపటికే రైలులోని రెండు కోచ్‌లు విడిపోయాయి. రైలులో కూర్చున్న ప్రయాణికుల్లో గందరగోళం నెలకొంది. అయితే, రైలు కోచ్‌లు విడిపోయిన తర్వాత ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అంతకుముందు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ జిల్లాలో రెండు రైళ్లు ఢీకొన్నాయి. రంగపాణి రైల్వే స్టేషన్ సమీపంలో ప్యాసింజర్ రైలు సీల్దా-అగర్తలా కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. 11 మంది మృతి చెందగా, 60 మందికి పైగా గాయపడ్డారు.

ఎమ్మెల్యేగా గెలిచిన జగన్ ప్రతిపక్షంలో ప్రజల తరపున పోరాడాలి..

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో దొంగలు పడ్డారు అని ఆరోపించారు. రెవెన్యూ దొంగలను కఠినంగా శిక్షించాలి.. పేదల భూములను బలవంతంగా కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల తరపున పోరాడాలి అని సూచించారు. అసెంబ్లీకి వెళ్లి అధికార పక్షం చేసే తప్పులను ఎండగట్టాలి అని పేర్కొన్నారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా ఉండిపోవడాన్ని తప్పుపడుతున్నామని సీపీఐ రామకృష్ణ అన్నారు. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలని అమలు చేయాల్సిందే అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. రాష్ట్రంలో కృష్ణ, తుంగభద్ర, గోదావరి నదులకు వరదలు వస్తున్నాయి.. కానీ రాయలసీమలో వర్షాలు కురవక కరువు తాండవిస్తోంది అని చెప్పుకొచ్చారు. శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సరఫరా చేయాలి అని సూచనలు చేశారు. సీఎం చంద్రబాబు కరువు జిల్లాలో పర్యటించాల్సిన అవసరం ఉంది అని సీపీఐ రామకృష్ణ తెలిపారు.

విజయవాడ వాసులకు సూపర్ గుడ్ న్యూస్..!



ఏపీలో విజయవాడ వాసులకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ అందించింది. నగరంలో పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వాటిని అభివృద్ధి చేయకపోవడం, స్థానికంగా ప్రజలు సేదతీరేందుకు అనువైన ప్రదేశాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నగరంలో పర్యాటకులతో పాటు స్థానికులనూ ఆకట్టుకునేందుకు నగరపాలక సంస్థ త్వరలో కెనాల్ బోటింగ్ ప్రారంభించనుంది. పర్యాటకులను ఆకర్షించేందుకు కెనాల్ బోటింగ్ కోసం ప్రణాళిక రూపొందించాలని కమిషనర్ ధ్యానచంద్ర ఇవాళ అధికారుల్ని ఆదేశించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా కెనాల్ బోటింగ్ ప్లాన్ ఉండాలని సూచించారు. బందర్, ఏలూరు, రైవస్ కాలువలను సుందరీకరించడం, విజయవాడ సందర్శకులను మరింత ఆకట్టుకునేలా చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ మేరకు కాలువల్ని సుందరీకరించి బోటింగ్ కు అవకాశం కల్పిస్తారు. ఇవాళ వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర కాలువలను సందర్శించి పర్యాటకులను ఆకట్టుకునేలా బోటింగ్ ప్రణాళికను అంచనా వేసి రూపకల్పన చేశారు. కాలువలకు ఇరువైపులా పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆయన సూచించారు. కాల్వల్లో వ్యర్థాలను పారవేయడాన్ని పర్యవేక్షించడానికి, నిరోధించడానికి డ్రోన్‌లను ఉపయోగించాలని, ఉల్లంఘించినవారికి జరిమానాలు విధించాలని ఆయన ఆదేశించారు. నగరంలో కృష్ణా కాలువల నీరు సమీప గ్రామాలకు తాగునీరుగా ఉపయోగపడుతుందని, కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాలు నీటిలోకి చేరకుండా తేలే పైపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కాలువల నుండి వ్యర్థాలను సేకరించి తొలగించడానికి నెట్‌లు, కన్వేయర్ బెల్ట్‌లను

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయండి!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ కులాలు, తమ అస్తిత్వ పోరాటాలను కూడా పక్కనపెట్టి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణలో మెజారిటీగా ఉన్న బీసీ కులాలు తెలంగాణ వస్తే తమ ఆకాంక్షలు నెరవేరి, సమాన గౌరవంతో జీవించవచ్చనుకున్నారు. కానీ తెలంగాణ వచ్చి దశాబ్దం దాటిన తర్వాత కూడా స్వరాష్ట్రంలో ఉన్న బీసీ కులాలు, ఎంబీసీలు, సంచార జాతుల వారి జీవితాల్లో ఏమాత్రం వెలుగులు చూడలేకపోతున్నాం. బీసీ కులాలకు అన్ని కులాలతో పాటుగా సమాన భాగస్వామ్యం లభిస్తుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆర్థిక స్వావలంబన లభిస్తుందని తమ ఉన్నత విద్య, ఉద్యోగం, సామాజిక హక్కులకు పూర్తి స్థాయి భరోసా, రక్షణ ఉంటుందనుకున్న బీసీ కులాలకు అదీ నుంచీ అవమానాలు వివక్షలే కొనసాగుతున్నాయి. కొన్ని సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగాలలో బొటాబొటి రిజర్వేషన్లు, కొందరు బీసీ నేతలకు అప్రధానమైన మంత్రులకు కేటాయించటం లాంటి చర్యలు బీసీల వెనుకబాటుతనాన్ని, సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేక పోతున్నాయి. అయితే తెలంగాణలో కులగణన లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నారనే కథనాలు చూసి పత్రికలో బీసీ వర్గాలు అగ్గి గుగ్గిలమైపోతున్నాయి.

బీసీ డిక్లరేషన్‌లో చెప్పిందేమిటి

కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీల రిజర్వేషన్ల పెంపు. కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు 23% నుండి 42%కి పెంపు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42% మొదటి అసెంబ్లీ సెషన్లోనే చట్టబద్ధమైన హోదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయింపు చేస్తామని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చింది. ఇంకా ఎన్నో పథకాలను బీసీలకు ఇచ్చి అమలు చేస్తానని చెప్పింది. కుల గణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని రాహుల్ గాంధీ మొదలు రేవంత్ వరకు మాట ఇచ్చిన విషయం మర్చిపోవద్దు.. కాంగ్రెస్ మాట ఇస్తే మోసం చేయదనే నమ్మకంతో సబ్బండ బీసీ వర్గాలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాయి.

కేసీఆర్ చేసిన మోసం ఇంతనా..

బీసీ గణన, రాజ్యాంగ సవరణలు గురించి ఇప్పుడు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం చేసిందోమిటో చెప్పగలరా? బీసీల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తన తన కుటుంబానికి సామాజిక న్యాయం చేశారే తప్ప బీసీలకు చేసిందేమీ లేదు.. దాదాపు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఉంటే కేసీఆర్ దాదాపు 10 శాతం రిజర్వేషన్ తగ్గించి 24 శాతానికి కుదించారు. బీసీలు తెలంగాణలో సర్పంచ్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు కాకుండా రాజకీయంగా అడ్డుపడ్డారు. అనేకమందికి కార్పొరేషన్ చైర్మన్, పాలక మండళ్లు సృష్టించి ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు సంబంధించిన కార్పొరేషన్ ఫెడరేషన్లకు గానీ, శాసనమండలిలో కానీ, నామినేటెడ్ పోస్టుల్లో కానీ బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. కార్పొరేషన్ పదవులు 36 లో కేవలం 3, ఎమ్మెల్సీలకు సంబంధించి 40లో 4 మాత్రమే బీసీ వర్గాలకు ఇచ్చారు. 56 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు మంత్రి మండలిలో ముగ్గురు మంత్రులు. ఎమ్మెల్యే సీట్లలో కూడా బీసీ అభ్యర్థులకు సరైన వాటా ఇవ్వలేదు. కేసీఆర్ పాలనలో చేనేత, కల్లు గీత, కమ్మరి కుమ్మరి వడ్రంగి వంటి అనేక కులవృత్తులు నిర్వీర్యం అయ్యాయి. ఆనాడు ఎంతో అట్టహాసంగా కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఏమైంది? ఆ సర్వే ఫలితాలను ఎందుకు బయటపెట్టలేదు. ఆ వివరాలన్నీ బయటకు వస్తే బీసీలకు పదవులు ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే తొక్కి పెట్టారనే అపవాదును మూట కట్టుకున్నారు. సరికదా బీసీ కులాలకి తీరని అన్యాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వంపై బీసీలు ఓటు ద్వారా ప్రతీకారం తీర్చుకున్నారు. ఎన్నో ఆశలతో రేవంత్ రెడ్డికి పట్టం కట్టిన తెలంగాణ బీసీలు మాత్రం గతంలో కేసీఆర్ చేసిన చారిత్రక తప్పిదాన్ని పునరావృతం చేయవద్దని మాత్రం బలంగా కోరుకుంటున్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు

బీసీ జనాభా లెక్కలు తీయాలి, జనాభా ఆధారంగా రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు మాత్రమే బీసీ కులాలకు సరియైన న్యాయం చేయగలవు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలుపరచాలి, కేవలం ఓట్ల కోసం మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే శిలాశాసనమేనని రుణమాఫీ సందర్భంగా చెప్పిన ముఖ్యమంత్రి... కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను సైతం అమలు చేయాల్సిందే. ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించిన రూ.9,200 కోట్లకు బదులుగా 20 వేల కోట్లు కేటాయించడం, కులగణన జరిగిన తర్వాతనే సంస్థలకు ఎన్నికలు నిర్వహించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల పక్షపాతిగా చరిత్రలో నిలిచిపోయే అవకాశాన్ని వదులుకోవద్దని సమస్త బీసీ కులాలు డిమాండ్ చేస్తున్నాయి.

బీహార్ రిజర్వేషన్లపై కోర్టు తీర్పు సామాజిక న్యాయ విరుద్ధం!

దేశ చరిత్రలోనే మొదటిసారిగా.. బిహార్‌లోని నితీష్ కుమార్ - తేజస్వి యాదవ్‌ల సంకీర్ణ ప్రభుత్వం 2022లో రాష్ట్రస్థాయిలో కుల జనగణన చేపట్టింది. సదరు సర్వేలో తేలిన అంశాల నేపథ్యంలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల రిజర్వేషన్ల శాతాన్ని 65 శాతానికి పెంచుతూ చట్టం చేసింది. రిజర్వేషన్ వ్యతిరేకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో కేసు వేశారు. తాజాగా.. మొన్నటి జూన్ 20న తీర్పునిచ్చిన పాట్నా హైకోర్టు.. సదరు రిజర్వేషన్ల పెంపును కొట్టివేసింది. వేల సంవత్సరాల వివక్షకు గురైన వర్గాలకు సమన్యాయం అందించాలనే అంశం ముందుకు వచ్చినప్పుడు మాత్రమే.. పరిమితి.. ప్రతిభ అనేవి పెద్దలకు గుర్తుకొస్తుంటాయి! ఏదేమైనా.. సామాజిక న్యాయం ఈ దేశపు బిడ్డలకు ఇంకా అందని ద్రాక్ష గానే మిగిలి ఉన్నది! దేశంలో మెజార్టీ వర్గమైన బీసీ వర్గాల జనగణన చేపట్టాలని, జనాభాకి అనుగుణంగా సమాజ సంపదలో న్యాయమైన వాటా అందించాలనే డిమాండ్‌కు అర్థశతాబ్దపు చరిత్ర ఉన్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికలకు ముందు బీసీ జనగణ చేపడతామని హామీ ఇచ్చి, ఆ పిదప.. అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి ఆ అంశంపై వెనక్కి తగ్గింది. కానీ దేశ చరిత్రలోనే మొదటిసారిగా.. బిహార్ ప్రభుత్వం 2022లో రాష్ట్రస్థాయిలో కుల జనగణన చేపట్టింది. ఆ సర్వేలో తేలిన అంశాల నేపథ్యంలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల రిజర్వేషన్ల శాతాన్ని 65 శాతానికి పెంచుతూ చట్టం చేసింది.

సమ ప్రాతినిధ్యం దక్కాలనీ..

అయితే రిజర్వేషన్ వ్యతిరేకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో కేసు వేశారు. తాజాగా.. మొన్నటి జూన్ 20న తీర్పునిచ్చిన పాట్నా హైకోర్టు.. సదరు రిజర్వేషన్ల పెంపును కొట్టివేసింది. తమకు దక్కాల్సిన సామాజిక న్యాయం దక్కుతుందని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మెజార్టీ వర్గాలను పాట్నా హైకోర్టు తీర్పు నిరాశకు గురిచేసింది. పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పు.. భారత రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా నిలబడిందన్నది సుస్పష్టం. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక.. ఎస్సీ, ఎస్టీల లాగా.. ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో సమ ప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చి చెప్పింది. 1990లో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతో పాటు, బీసీ వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం

కల్పించింది. ఈ నివేదికలో.. జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ పరిమాణం ఉండాలని తేల్చిచెప్పి, తాజా లెక్కలు లేవు కాబట్టి.. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుని బీసీ రిజర్వేషన్లను 27 శాతంగా నిర్ణయించింది. బీసీల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బీసీ వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని సిఫార్సు చేసింది.

రాజ్యాంగంలో లేని నిబంధన!

ఇందుకు అనుగుణంగా బిహార్ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కులాల వారీ జనగణన చేపట్టి తదనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకి సమ ప్రాతినిధ్యం అందించే దిశలో రిజర్వేషన్ల పెంపుకు పూనుకున్నది. అన్ని వర్గాల రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదంటూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉటంకించిన పాట్నా హైకోర్టు.. 50 శాతం పరిమితి దాటినందున రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సమానతా సూత్రాలకు సైతం విరుద్ధమంటూ న్యాయమూర్తులు పేర్కొన్నారు. నిజానికి ఈ 50 శాతం పరిమితి అనేది రాజ్యాంగంలో ఎక్కడా పేర్కొనబడలేదు. కేవలం 1992లో సుప్రీంకోర్టు వెలువరించిన ఇంద్రా సాహ్నీ తీర్పులో.. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి ఉండాలంటూ మొదటిసారిగా ప్రస్తావించింది. 1985లో వెలువడిన కె.సి. వసంత్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక తీర్పులో భాగంగా జస్టిస్ చిన్నప్పరెడ్డి ప్రతిభ పేరుతో అగ్రవర్ణాలు రచించే కుట్రలను ఎండగట్టారు. రిజర్వేషన్ ద్వారా ఉద్యోగంలో చేరిన వారు సమర్థంగా పనిచేయలేరన్నది ఒక తప్పుడు ఊహ మాత్రమే. తమకే పరిమితమైన ఒక పవిత్రపు ఆవరణలోకి ఇతరులు ప్రవేశిస్తే కలుషితమవుతుందంటూ స్వార్థపర వర్గాలు ప్రచారంలో పెడుతున్న ఒక దుర్మార్గపు ఆలోచన మాత్రమే అది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించితే ప్రతిభ దెబ్బతింటుందనడానికి సైతం ఎలాంటి శాస్త్రీయ ప్రాతిపదిక లేదు! అంటూ తేల్చేసాడాయన.

ఎప్పుడో 50 శాతం దాటేసింది!

ఆర్టికల్ 16 ప్రకారం.. తగిన ప్రాతినిధ్యం లేని వెనుకబడిన తరగతి పౌరుల నియామకాల కోసం రిజర్వేషన్ నిబంధనను రాజ్యం రూపొందించాలి. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత సైతం వెనుకబడిన తరగతులకు ఇంకా ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం లేదన్నది సుస్పష్టం. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 90 మంది ఉంటే అందులో కేవలం ముగ్గురే ఓబీసీలు ఉన్నారని పోయిన ఏడాది సెప్టెంబర్‌లో పార్లమెంటులో ఇవ్వబడిన సమాచారం తేల్చి చెప్పింది. స్వార్థపర వర్గాలు అమలుపరిచిన అమానుష కులవివక్ష కారణంగా వెనుకకు నెట్టివేయబడిన వర్గాలకు నేటికీ తగిన పాతినిధ్యం లేదనడానికి.. వారి న్యాయమైన వాటా వారికి దక్కడం లేదనడానికి ఇంతకు మించిన దాఖలా ఏమున్నది. ఈ మధ్యనే వెలువడిన వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ సంస్థ వెలువరించిన నివేదిక ప్రకారం.. భారతదేశంలోని శతకోటీశ్వరుల్లో 90 శాతం మంది అగ్రవర్ణాల వారే ఉన్నారు. దురదృష్టవశాత్తూ.. ఈ చేదు వాస్తవాలేవీ తీర్పులచ్చే పెద్దలకు కనిపించడం లేదు. 2019లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రవర్ణ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ ద్వారా 50% పరిమితి ఎప్పుడో ఉల్లంఘించబడింది. అంతకు ముందు 49.5%గా ఉన్న రిజర్వేషన్లు.. ఈడబ్ల్యూఎస్‌తో కలిపి 59.5 శాతానికి చేరింది. ఆ అగ్రవర్ణ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధమేనంటూ తీర్పులిచ్చిన న్యాయమూర్తులకు.. 50% పరిమితి గుర్తుకు రాలేదు. వేల సంవత్సరాల వివక్షకు గురైన వర్గాలకు సమన్యాయం అందించాలనే అంశం ముందుకు వచ్చినప్పుడు మాత్రమే.. పరిమితి.. ప్రతిభ అనేవి పెద్దలకు గుర్తుకొస్తుంటాయి! ఏదేమైనా.. సామాజిక న్యాయం ఈ దేశపు బిడ్డలకు ఇంకా అందని ద్రాక్ష గానే మిగిలి ఉన్నది! సమభావం, సౌభ్రాత్రం, పునాదులై ఇల్లు లేచి, జనావళికి శుభం పూసే రోజు కోసం నిరీక్షణ ఇంకా కొనసాగుతూనే ఉన్నది!

అక్కడ నిధుల వర్షం.. ఇక్కడ 'గాడిదగుడ్డు'

కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు చేసింది. దశాబ్దం తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఈ రెండు రాష్ట్రాలకు కలిసి వచ్చింది. ఇందులోనూ బిహార్ నుంచి 17 సీట్లు (జేడీయూ 12, లోక్ జనశక్తి 5), ఆంధ్రప్రదేశ్ నుంచి 18 (టీడీపీ 16, జనసేన 2) సీట్లు కీలకంగా మారాయి. అయితే ఆ రెండు రాష్ట్రాలు ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేసినా.. వాటిని సున్నితంగా తిరస్కరించిన కేంద్రం.. బడ్జెట్‌లో మాత్రం నిధుల వర్షం కురిపించింది. ఏపీలో అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల సాయంతో పాటు పోలవరం నిర్మాణానికి సాయం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇస్తామని వెల్లడించింది. బిహార్‌లో రోడ్ల అభివృద్ధికి రూ.26 వేల కోట్ల సాయంతో పాటుగా ఎయిర్ పోర్టులు, మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడతామని పేర్కొన్నది. ఇదే సమయంలో తెలంగాణకు 'గాడిద గుడ్డు' మాత్రమే వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీలకు పూర్తిస్థాయిలో మద్దతిచ్చి, ప్రాంతీయ పార్టీని పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి ఉత్పన్నమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నిరసనలు తెలిపినా..

ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) అధికారంలోకి రాగా, కేంద్రంలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకున్నది. అయితే రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టాన్ని బీజేపీ నేతృత్వంలోని కేంద్రం పట్టించుకోలేదు. ఫుల్ మెజార్టీ ఉండడం, ఏ పార్టీ మద్దతు అవసరం లేకపోవడంతో ఎవరి డిమాండ్లను నెరవేర్చలేదు. అయితే విభజన చట్టంలోని అంశాలతోపాటు వివిధ డిమాండ్లను సాధించేందుకు మొదటి ఐదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగానే వ్యవహరించింది. అయినా వివక్ష చూపిస్తుండడంతో మరో ఐదేళ్లు ఓపెన్‌గానే నిరసన తెలిపింది. అనేక సమావేశాలను బహిష్కరించింది. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో మూడోసారి కూడా మోడీ నేతృత్వంలోని బీజేపీనే అధికారాన్ని చేజిక్కించుకున్నది. దీంతో నిధులు సాధించుకునేందుకు కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి.. మోడీని పెద్దన్న అని పిలిచారు. ఢిల్లీ వెళ్లి ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిసి వినతులను అందజేశారు. రాష్ట్ర సమస్యలను వారికి అర్థం చేయించారు. అయినా తెలంగాణకు మొండిచేయే లభించింది. దీంతో నీతి ఆయోగ్ మీటింగ్‌ను బహిష్కరించి తెలంగాణ ప్రభుత్వం కేంద్రంపై నిరసన తెలిపింది.

ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ..

దశాబ్ద కాలంగా తెలంగాణకు చెందిన అనేక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ప్రస్తుత బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు లేకపోవడంతో.. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచే తెలంగాణపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదనే అభిప్రాయం సాధారణ ప్రజల్లో నెలకొంటున్నది. అనేక జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించినప్పటికీ.. తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ఈ సారి కూడా పట్టించుకోలేదు. విభజన చట్టంలోని హామీలైన బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీల గురించి అతీగతీ లేదు. రైల్ కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలు ఇప్పటివరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఐటీఐఆర్ ప్రాజెక్టు, పారిశ్రామిక కారిడార్‌పై స్పంద

గోధుమ చపాతీతో జీర్ణ సమస్యలా? పోషకాల చిరుధాన్యాలతో రోటీలు చేసేయండి.. బలే రుచి!

రోజువారీ భోజనంలో అన్నంతో పాటు రొట్టెలు తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. రొట్టె అంటే ప్రాథమికంగా గోధుమ పిండితో చేసిన రొట్టె అనే అందరూ అనుకుంటారు. కానీ చాలా మందికి గోధుమ రొట్టె తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. గొంతు-ఛాతీ చికాకు, గొంతు సమస్యలు కూడా కనిపిస్తుంటాయి. గోధుమలలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడం కష్టం. అదనంగా గోధుమలలో ఉండే గ్లూటెన్ చాలా మందికి సహించదు. ఇలాంటి రొట్టె తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. గోధుమలకు బదులుగా తృణధాన్యాలతో చేసిన రొట్టె తినవచ్చు. వోట్స్, మిల్లెట్, బార్లీ పిండితో తయారు చేసిన రొట్టెలు తినవచ్చు. ఈ రొట్టెలు తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పోషకాల లోపం తలెత్తదు. గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా శెనగపిండి కూడా వినియోగించవచ్చు. బరువు నియంత్రణతో పాటు, మొత్తం ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. అలాగే గోధుమ పిండికి బదులుగా జొన్నలతో చేసిన పిండితో రొట్టెలు తయారు చేసుకోవచ్చు. సులభంగా జీర్ణమయ్యే ఈ ఆహారంలో ప్రొటీన్లు, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మిల్లెట్‌తో చేసిన పిండి రొట్టె కూడా ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఐరన్, మెగ్నీషియం, వివిధ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

సులువుగా బరువు తగ్గాలనుకుంటున్నారా అయితే ఈ ఒక్క సూపర్ డ్రింక్ తాగితే సరి..

బరువు తగ్గడం అంత తేలికైన పని కాదు. చాలా మందికి ఇది 'మిషన్ అసాధ్యం' లాంటిది. ఆరోగ్యకరమైన జీవనశైలితోపాటు జిమ్‌లో చెమటలు పట్టించడం, కఠినమైన డైట్ ఫాలో అయితే గానీ కోరుకున్న శరీరాకృతి సొంతం కాదు. డైట్, ఎక్సర్ సైజ్‌ల వల్ల బరువు తగ్గుతారని నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు. దానితో పాటు 7 గంటల నిద్ర కూడా అవసరం. అలాగే ఒత్తిడిని తగ్గించడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం వంటి ఆరోగ్యవంతమైన జీవనం అవసరం. వీటన్నింటితోపాటు ప్రతిరోజూ ఒక గ్లాసు ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగితే బరువు ఇట్టే తగ్గిపోవచ్చు. ఎండుద్రాక్షను సూపర్‌ఫుడ్‌గా చెప్పవచ్చు. ఎముకలను బలోపేతం చేయడం నుంచి రక్తపోటును తగ్గించడం, ఊపిరితిత్తులను నిర్విషీకరణ చేయడం, జీవక్రియను పెంచడం వరకు ఈ డ్రై ఫ్రూట్ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగినప్పుడల్లా, అది మీ బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. అయితే ఎండుద్రాక్షను మాత్రమే తింటే సరిపోదు. వీటిని నీళ్లలో నానబెట్టిన తర్వాత తినాలి. ఎండు ద్రాక్షలో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇది పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా అతిగా తినడం మానేస్తారు. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు కూడా తీపి పదార్థాలు తినాలనే కోరికను నివారిస్తుంది. ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి శక్తిని అందించడంలో సహాయపడతాయి. మరోవైపు ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది శరీరానికి అవసరమైన ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను కూడా అందిస్తుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది.

ఎండుద్రాక్ష నీటిని ఎలా తయారు చేయాలంటే..

ఒక పాన్‌లో 2 కప్పుల నీటిని మరిగించాలి. గ్యాస్‌ను ఆపివేసి ఆ నీరు గది ఉష్ణోగ్రతకు వచ్చే వరకు వేచి ఉండాలి. తర్వాత అందులో 1 కప్పు ఎండుద్రాక్షను నానబెట్టాలి. ఎండుద్రాక్షను కనీసం 8 గంటలపాటు నీటిలో నానబెట్టాలి. తర్వాత ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని మైక్రోవేవ్‌లో మళ్లీ వేడి చేయాలి. వీటిని రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం నిద్రలేచి ఈ ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగాలి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని రోజు ప్రారంభంలో తాగడం వల్ల బరువు సులభంగా తగ్గుతుంది.

అమృతం కన్నా ఎక్కువ ఈ నీరు.. డైలీ ఓ గ్లాసు తాగితే ఆ సమస్యలన్న మాటే ఉండదు..

అసలే ఎండాకాలం.. దీంతో శరీరంలోని పోషకాలు క్రమంగా తగ్గుతుంటాయి. అందుకే.. ఎల్లప్పుడూ హైడ్రేట్‌గా ఉండటం ముఖ్యం.. అందుకే.. అమృతం లాంటి బార్లీ నీటిని ఎల్లప్పుడూ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బార్లీ నీరు మన శరీరానికి అమృతం లాంటిది. ఇది చాలా పోషకమైన పానీయం.. దీనిలోని గుణాలు, పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అందుకే.. బార్లీ నీటిని క్రమంతప్పకుండా తీసుకోవాలి.. ముఖ్యంగా ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయి. రోజూ తాగలేకపోతే కనీసం వారానికి మూడు సార్లు అయినా తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. రక్తనాళాల్లో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి బార్లీ నీరు గొప్ప మార్గం. రక్తంలో నిల్వ ఉన్న కొవ్వు వేగంగా కరిగిపోవడం ప్రారంభమవుతుంది. బార్లీలో బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది.. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అందుకే బరువు తగ్గాలనుకున్న వారు క్రమం తప్పకుండా ఈ నీటిని తాగాలి. బార్లీ నీరు ఎముకలలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను విచ్ఛిన్నం చేస్తుంది. కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. బార్లీలో ఫైబర్, జీర్ణక్రియకు ఉపయోగపడే ఇతర ముఖ్యమైన పోషకాలు అధికంగా ఉంటాయి. సాంప్రదాయకంగా, బార్లీ నీటిని గ్యాస్ట్రోఎంటెరిటిస్, వేడి అలసట, ఇతర కడుపు సంబంధిత సమస్యలకు ఇంటి నివారణగా ఉపయోగిస్తారు. బార్లీ నీరు దాని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ లక్షణాల కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారంగా మారుతుంది. బార్లీ నీటిని సిద్ధం చేయడానికి ఒక టేబుల్ స్పూన్ బార్లీని లేదా బార్లీ గింజల పొడిని రెండు గ్లాసుల నీటిలో వేసి మరిగించండి.. రుచి కోసం కావాలంటే ఉప్పు కూడా జోడించుకోండి.. మరిగించిన అనంతరం చల్లారిన తర్వాత ఫిల్టర్ చేయండి. దీనిలో నిమ్మరసం, తేనె లేదా యాలకుల పొడితో కలిపి తాగవచ్చు. అలాకాకుండా ఫిల్టర్ లేకుండా కూడా తాగొచ్చు.. వాటి గింజలను నమిలి తినొచ్చు..

దానిమ్మ ఆరోగ్యానికి మంచిదే.. కానీ వీరికి మాత్రం విషంతో సమానం! బీ కేర్ ఫుల్..

పిల్లలైనా, వృద్ధులైనా, పేషెంట్లైనా దానిమ్మ ఎంతో మేలు చేస్తుంది. రోజూ గుప్పెడు ఎర్రటి దానిమ్మ గింజలు తింటే రక్తహీనత సమస్య నుంచి బలహీనత వరకు ఎన్నో రకాల రుగ్మతలు తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. కానీ, అందరూ దానిమ్మ గింజలు తినకూడదు. రక్తహీనత సమస్య నివారణలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. కానీ ఈ సమస్య ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ ఈ పండును తినకూడదు. ముఖ్యంగా ఈ కింది ఆరోగ్య సమస్యలున్నవారు దానిమ్మ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలకు బదులుగా హాని కలుగుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రక్తపోటు తక్కువగా ఉన్నవారు దానిమ్మ తినకూడదు. దానిమ్మ సాధారణంగా చల్లని పండ్లు. తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మ తినడం వల్ల రక్త ప్రసరణ మందగించవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా ఎండు దానిమ్మ తినకూడదు. దానిమ్మ తీపి పండు. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు దానిమ్మకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఎలర్జీ సమస్యలు ఉన్నవారు కూడా దానిమ్మ విత్తనాలకు దూరంగా ఉండాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇలాంటి వారు దానిమ్మ తినడం వల్ల అలర్జీ సమస్యలు మరింత పెరుగుతాయి. కానీ అది అందరికీ వర్తించకపోవచ్చు. ఖాళీ కడుపుతో దానిమ్మ తినకూడదు. దానిమ్మ విత్తనాలు లేదా దానిమ్మ జ్యూస్ ఖాళీ కడుపుతో తినడం వల్ల అసిడిటీతో పాటు వివిధ శారీరక సమస్యలు తలెత్తుతాయి.

ఆస్తమా అంటే ఏమిటి? ఇది ఎందుకు వస్తుంది దీనిని పూర్తిగా నివారించలేమా

ఆస్తమా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోశ సమస్య. భారతదేశంలో కూడా ఈ వ్యాధి కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి. సకాలంలో నియంత్రించకపోతే మరణానికి కూడా దారి తీస్తుంది. చాలా సందర్భాలలో ప్రజలు ఈ వ్యాధి లక్షణాలను గుర్తించరు. ప్రజలు దీనిని సాధారణ దగ్గు లేదా శ్వాస సమస్యగా విస్మరిస్తారు. దీని కారణంగా ఈ వ్యాధి నిరంతరం పెరుగుతోంది. సమస్య తీవ్రంగా మారినప్పుడు, రోగులు చికిత్స కోసం వైద్యుని వద్దకు వెళతారు. కానీ ఆస్తమా అనేది శాశ్వత నివారణ కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాధిని మాత్రమే నియంత్రించవచ్చు. ఈ వ్యాధి వచ్చిన తర్వాత అది ఎప్పటికీ తగ్గదు.

ఆస్తమా అంటే ఏమిటి ఎందుకు వస్తుంది

అయితే అస్తమా అంటే ఏమిటి ఇది రావడానికి కారణాలు ఏమిటి? అలాగే శాశ్వత నివారణ ఎందుకు సాధ్యకాదో నిపుణుల ద్వారా తెలుసుకుందాం. ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వ్యాధి అని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇనిస్టిట్యూట్‌లోని పెనాలజీ విభాగంలోని అనిమేష్ ఆర్య అన్నారు. ఇందులో శ్వాసనాళాలు వాపుకు గురై కుంచించుకుపోతాయి. దీని కారణంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. శ్వాసనాళంలో శ్లేష్మం రావడం ప్రారంభమవుతుంది. సమస్య కొనసాగితే, అది ప్రాణాంతకం కూడా కావచ్చు. ఆస్తమా ఏ వయసులోనైనా రావచ్చు. కానీ పిల్లలు, వృద్ధులు ఎక్కువగా బాధితులగా మారుతారు. దేశంలో ఆస్తమా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. పెరుగుతున్న కాలుష్యమే ఈ వ్యాధి కేసులు పెరగడానికి ప్రధాన కారణం.

లక్షణాలు ఏమిటి?

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది

ఛాతీలో బిగుతుగా ఉన్న భావన

కఫంతో కూడిన దగ్గు

నిద్రలో ఛాతీలో గురక

ఈ వ్యాధికి కారణం ఏమిటి

ధర్మశిల నారాయణ్ హాస్పిటల్‌లోని పల్మోనాలజీ అండ్ స్లీప్ మెడిసిన్ విభాగంలోని డాక్టర్ నవనీత్ సూద్ పలు విషయాలను వెల్లడించారు. ఆస్తమాకు అనేక కారణాలు ఉన్నాయి. కాలుష్యం, అధిక ధూమపానం, ఏదైనా రకమైన శ్వాసకోశ సంక్రమణకు గురికావడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధి జన్యుపరమైన కారణాల వల్ల కూడా వస్తుంది. అంటే మీ కుటుంబంలో ఎవరైనా ఇంతకు ముందు ఈ వ్యాధితో బాధపడి ఉంటే, మీరు కూడా దీని బారిన పడే అవకాశం ఉంది.

ఆస్తమాకు శాశ్వత చికిత్స ఎందుకు లేదు

పల్మోనాలజీ, స్లీప్ మెడిసిన్ విభాగంలో నారాయణ్ హాస్పిటల్, గురుగ్రామ్ డా.శ్వేతా బన్సాల్ మాట్లాడుతూ.. ఆస్తమాను పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. దానిని నియంత్రించడం మాత్రమే సాధ్యమవుతుందని వివరించారు. జన్యుపరమైన, పర్యావరణ కారణాల వల్ల ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు. ఆస్తమాను పూర్తిగా నయం చేసే వైద్య చికిత్స లేదు. ఒక వ్యక్తిలో ఆస్తమా దాడి అతని రోగనిరోధక వ్యవస్థ వల్ల కూడా వస్తుంది. ఈ రకమైన సమస్యకు శాశ్వత చికిత్స కష్టం అవుతుంది. అందుకే ఆస్తమాకు మందు లేదు. అయితే ఇది ఆందోళన చెందాల్సిన విషయం కాదు. మంచి జీవనశైలి, మంచి ఆహారం, ఇన్‌హేలర్ వాడకం ద్వారా ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు.

ఆస్తమాను ఎలా నివారించాలి

ఈ వ్యాధి నివారణ కూడా ముఖ్యం. దీని కోసం, మీరు మీ చుట్టూ పరిశుభ్రతను కాపాడుకోవాలి. దుమ్ము, బురద, పొగ నుండి రక్షణ చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా యోగా చేయండి. ఎక్కువ నూనె తీసుకోవడం మానుకోండి. ధూమపానం చేయవద్దు. మురికి ప్రదేశాలలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించండి.

పూర్తి చికిత్స అవసరం

ఆస్తమాకు శాశ్వత నివారణ లేదని, అయితే తప్పనిసరిగా మందుల కోర్సు పూర్తి చేయాలని ఢిల్లీలోని జీటీబీ హాస్పిటల్ డాక్టర్ అంకిత్‌కుమార్ చెప్పారు. ఈ వ్యాధి సంభవించినట్లయితే మందుల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. క్రమం తప్పకుండా వేసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని సందర్భాల్లో ప్రజలు ఆస్తమాను నియంత్రించడానికి మందులు తీసుకుంటారు. కానీ కొంత ఉపశమనం పొందిన తర్వాత చికిత్సను ఆపివేస్తారు. ఎందుకంటే ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు. అటువంటి పరిస్థితిలో ఆస్తమా దాడి మళ్లీ సంభవిస్తుంది. వ్యాధిని నియంత్రించడానికి ప్రజలు మందుల కోర్సును మధ్యలోనే వదిలివేయవద్దని సూచించారు.

చెడు కొలెస్ట్రాల్‌ను తరిమికొట్టాలా

ప్రతిరోజూ ఉదయం ఈ ఆకును నమలండి.. గుండె ఆరోగ్యంగా..

మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి గుండె. ఇది ఆరోగ్యంగా ఉండాలంటే కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అధిక కొలెస్ట్రాల్ హార్ట్ బ్లాక్‌కు దారి తీస్తుంది. దీంతో ప్రాణాంతకంగా మారుతుంది. మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్ ఉన్నాయి - మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ అధిక స్థాయిలో ఉండటం వల్ల ఆరోగ్యంలో పెద్దగా మార్పు ఉండదు. కానీ చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే, గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. సాధారణంగా నెయ్యి, వెన్న, చీజ్‌తో సహా నట్స్, ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. నిర్దిష్ట వయస్సు తర్వాత ఈ

ఆహారాల వినియోగాన్ని నియంత్రించడం చాలా ముఖ్యం. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి మసాలా ఆహారాన్ని నివారించడం ఎంత ముఖ్యమో, వివిధ సాధారణ ఆహారాలు, ఆయుర్వేద మందుల ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం సాధ్యమవుతుంది. వంటలో ప్రత్యేక రుచిని తీసుకురావడానికి చాలా మంది కరివేపాకును ఉపయోగిస్తారు. ఇది వంటకు రుచిని జోడించడమే కాదు, కరివేపాకు ఆయుర్వేద ఔషధంగా సాటిలేనిది.

జ్యూస్ చేయడం కాదు. అప్పుడు ఒక గ్లాసు నీరు తాగాలి. చెడు కొలెస్ట్రాల్ స్థాయి క్రమంగా తగ్గుతుంది. కరివేపాకులో

దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. కరివేపాకులో కాల్షియం, ఫైబర్, ఐరన్,





యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని సహజంగా తగ్గించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణులు ప్రతిరోజూ ఉదయం 7-8 కరివేపాకులను నమలాలని సిఫార్సు చేస్తారు. వండడం లేదా క్యాల్షియం, ఫైబర్, ఐరన్ పుష్కలంగా ఉన్నందున అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ ఉదయాన్నే కరివేపాకును నమలడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరిగి జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

కొత్తిమీర గింజలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే..!

వంటగదిలో ఉండే వివిధ పదార్థాలతో పలు వ్యాధులకు ఉపశమనం పొందవచ్చు. ఉదాహరణకు పసుపు, జీలకర్ర, కొత్తిమీర వంటివి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్కో మసాలా దినుసులకు ఒక్కో రకమైన ఔషధ గుణాలు ఉంటాయి. వీటిని వండి తిన్నా లేదా పచ్చిగా తిన్నా.. ఏ రూపంలో తీసుకున్న ప్రయోజనకరమే. విపరీతమైన వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకు కొత్తిమీర ఎంతో ఉపయోగపడుతుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అందుకే వేసవిలో కొత్తిమీర నానబెట్టిన నీటిని

తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగినా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీర్ణ సమస్యలకు కొత్తిమీర బాగా ఉపయోగపడుతుంది. కొత్తిమీర గింజల్లో నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది. కొత్తిమీర గింజలు పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ పోషకాలతో నిండి ఉంటాయి. కొత్తిమీర గింజల్లో విటమిన్ ఎ, సి, కె ఉంటాయి. కొత్తిమీర విత్తనాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి,

జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. కొత్తిమీర గింజల్లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజూ కొత్తిమీర గింజల నీటిని తాగడం వలన వివిధ రకాల ఫ్లూ, అలెర్జీలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చు. కొత్తిమీర గింజలు శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. కాబట్టి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగడం వల్ల శరీరంలోని హానికరమైన టాక్సిన్స్ తొలగిపోతాయి. శరీరం డిటాక్సిఫై అవుతుంది. చాలా మంది తరచుగా యూరినరీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతుంటారు. కొత్తిమీర గింజలు ఇలాంటి వారికి బాగా ఉపయోగపడతాయి. యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కొత్తిమీర గింజల నీటిని రోజూ తీసుకోవడం వల్ల నివారించవచ్చు. కొత్తిమీర గింజల డ్రింక్ ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా 1 టీస్పూన్ కొత్తిమీర గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని తాగాలి. రుచి కోసం కొంచెం చక్కెర లేదా తేనె చేర్చుకోవచ్చు.

పాలరాతి బొమ్మే అంటే నమ్మేలా నెరజాన..!

సినిమాలు మాత్రమే హీరోయిన్ గా క్రేజ్ సంపాదించొచ్చు అనేది ఒకప్పటి మాట అసలు సినిమాలు ఛాన్సులు రాకపోయినా సరే సోషల్ మీడియా తో సత్తా చాటొచ్చు అని ఇప్పుడు చెప్పాల్సి వస్తుంది. కొందరు హీరోయిన్స్ కేవలం ఈ సోషల్ మీడియా వల్లే తమ ఇమేజ్ ని డబుల్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఇన్ స్టాగ్రాం లో ఫోటో షూట్స్ తో ప్రేక్షకులకు పిచ్చెక్కిస్తూ సూపర్ పాపులర్ అవుతున్నారు. అలాంటి భామల లిస్ట్ ఒకటి తీస్తే అందులో మొదటి పేరు అందాల భామ దిశా పటాని ఉంటుంది. కాల్విన్ క్లెయిన్ లో దుస్తులకు బ్రాండ్ అంబాసిడర్ అయిన అమ్మడు ఆ బ్రాండ్ ప్రమోషన్స్ ఏమో కానీ దిశాకు మాత్రం అదిరిపోయే రేంజ్ లో క్రేజ్ వచ్చింది. రోజుకొక ఫోటో షూట్ తో అప్పట్లో అమ్మడు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో దిశా పటాని ఫోటో కనిపిస్తే చాలు లక్షల కొద్దీ లైకులు వచ్చేస్తున్నాయి. దిశా పటాని ఏం చేసినా అదో సెన్సేషన్ అనిపించేలా ఆమె ఫోటో షూట్స్ ఉన్నాయి. తనపై ఫాలోవర్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం నిరాశపరచని ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ గా మరోసారి రెచ్చిపోయింది. మోడ్రెన్ లైట్ యాష్ కలర్ డ్రెస్ లో పరువాలన్నీ కనిపించేలా దిశా అందాల విందు ఫాలోవర్స్ కు కిక్ ఎక్కిస్తున్నాయి. ఒక్కసారి చూసి చూపు తిప్పుకోలేనంత అందం ఆమెది అందుకే దిశా ఫోటోలకు సోషల్ మీడియాలో అంత డిమాండ్ ఏర్పడుతుంది. దిశా కొత్త ఫోటోలు చూసి ఈ అమ్మడు పాలరాతి బొమ్మే అంటూ క్రేజీ కామెంట్స్ పెట్టేస్తున్నారు ఆడియన్స్. ఇక దిశా సినిమాల విషయానికి వస్తే ఈమధ్యనే కల్కి 2898ఏడి సినిమాలో తళుక్కున మెరిసింది అమ్మడు. సినిమాలో ఆమె సాంగ్ కొంతమందికి అంతగా ఎక్కకపోయినా కల్కిలో అమ్మడిని చూసి దిశా ఫ్యాన్స్ మాత్రం ఖుషి అయ్యారు. లోఫర్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చి ఆ సినిమా ఫ్లాప్ అవ్వగానే మళ్లీ ఇటు వైపు తొంగి చూడని దిశా పటాని మళ్లీ ఈ మెరుపులు చూసి ఎవరైనా ఛాన్స్ ఇస్తే మాత్రం ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో టాలీవుడ్లో కూడా తన ఫాం కొనసాగించేస్తుందని చెప్పొచ్చు.

హీటెక్కించిన హాట్ బ్యూటీ!

బాలీవుడ్ లో ఎంతమంది అందగంత్తులున్నా! త్రిప్తీ డిమ్రీ తర్వాత అన్నంత గా అమ్మడు ఫేమస్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఒకే ఒక్క హిట్...చిన్న రోల్ అయినా త్రిప్తిని తారా స్థాయికి తీసుకెళ్లింది యానిమల్. పాన్ ఇండియాలో అమ్మడి క్రేజ్ ఇప్పుడు మామూలుగా లేదు. ఒక్క హిట్ తో లైఫ్ టర్న్ అయిపోయింది. బాలీవుడ్ లో బిజీ నటీమణిగా మారిపోయింది. అప్పటి నుంచి నెట్టింట త్రిప్తి ఎలాంటి ఫోటో అప్ లోడ్ చేసినా హాట్ టాపిక్ గానే మారుతోంది. అమ్మడు మూములాగానే ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన బ్రాండ్ వేస్తుంది. అదే ఫాలోయింగ్ పీక్స్ లో ఉంటే ఇంకే రేంజ్ లో చెలరేగుతుందో చెప్పాల్సిన పనిలేదు. గత ఐదారు నెలలుగా త్రిప్తీ ఈ రకమైన యాంగిల్ లోనే నెట్టింట హాట్ టాపిక్ గా మారుతుంది. ఇన్ స్టా వేదికగా డిజైనర్ దుస్తుల్లో దూరిన ఫోటోల్ని వదులుతోంది. తనదైన మార్క్ ఎలివేషన్లతో ఆకట్టుకుంటోంది. తాజాగా అమ్మడు మరో స్టైలిస్ పిక్ తో వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా వైట్ కలర్ ఫ్రాక్ దుస్తుల్లో అమ్మడు ముస్తాబైన విధానానికి యువత ఫిదా అవుతుంది. నెక్ నుంచి హ్యాండ్స్ బాటమ్ ఒరకూ ఒకే డిజైన్ లో ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. డ్రెస్ మ్యాచింగ్ లో దుస్తుల్లో నూ తనదైన మార్క్ ఎలివేషన్ కి ఛాన్స్ ఇచ్చింది. అమ్మడి మ్యాకప్, హెయిర్ స్టైల్, ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది త్రిప్తీని మరింత అందంగా హైలైట్ చేసింది. ఇక త్రిప్తీ డిమ్రీ నటించిన - బ్యాడ్ న్యూజ్ - సినిమా రిలీజ్ కోసం ఎదురు చూస్తోంది. సినిమా ప్రమోషన్ లో చురుకుగా పాల్గొంటుంది. ఎక్కడికెళ్లినా త్రిప్తి అభిమానులు చూడటానికి గుమ్మి గూడుతున్నారు. అభిమా నుల ఆరాటం చూసి త్రిప్తి కూడా అంతే సంతోష పడుతోంది. ఏ నటికైనా కావాల్సింది ఈ రకమైన ఆదరణే కదా అంటూ సంతోషం వ్యక్తం చేసింది.

సిల్వర్ ఫ్రాకులో శ్రీయ గుండె గుభేల్

సిల్వర్ బ్లౌజులో గుండె గుభేల్మనిపిస్తోంది. వరుసగా డిజైనర్ గౌనుల్లో ఈ సీనియర్ నటి అందచందాలు హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే! అనే రేంజులో కనిపిస్తోంది ఈ బ్యూటీ. అయితే సదరు బ్యూటీ వయసు ఎంతో తెలిస్తే షాక్ తినకుండా ఉండలేరు. ఇంతకీ ఈ బ్యూటీ వయసు ఎంత? అంటే.. అక్షరాలా నలభై ఒకటి. ఇంత లేట్ వయసులోను శ్రీయ తనదైన అందం రూపలావణ్యంతో మతులు చెడగొడుతోంది. ఈ వేషధారణ చూడగానే అభిమానులు రెచ్చిపోతున్నారు. 41 వయసులో ఉన్నా ఇంకా శ్రీయలో టీనేజీ వైబ్స్ మిస్ కావడం లేదని కితాబిచ్చేస్తున్నారు. అందమైన చిరునవ్వు.. చేప కళ్లతో గుండెల్ని గిల్లేస్తోందని కూడా అభిమానులు పొగిడేస్తున్నారు. తాజా ఫోటోషూట్ లో రకరకాల డిజైనర్ గౌనుల్లో శ్రీయ ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. 2001లో సినీ అరంగేట్రం చేసినప్పటి నుండి సౌత్ - నార్త్ రెండు పరిశ్రమల్లోను సుపరిచితురాలిగా మారిన శ్రీయ విదేశీ క్రీడాకారుడు ఆండ్రీ కోశ్చీవ్‌ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లయి బిడ్డకు జన్మనిచ్చినప్పటికీ ఈ రోజు కూడా తనపై ప్రశ్నార్థకమైన చూపుల తాకిడిని అనుభవిస్తున్నట్లు జాతీయ మీడియా ఇంటర్వ్యూలో వెల్లడించింది. పరిశ్రమలోని మహిళా నటీనటులను పనికిమాలిన వ్యక్తులుగా భావిస్తారా? అనే ప్రశ్నకు శ్రీయ సమాధానం ఇచ్చింది. %-%అన్ని సమయాల్లో%-% ఇలానే జరుగుతుందని శ్రీయ చెప్పింది. నాకు ఇలానే అనిపిస్తుంది. అందుకే నేను నా పాత స్నేహితులను ఇష్టపడుతాను.. తిరిగి వారితోనే నాణ్యమైన సమయాన్ని గడుపుతాను.. అని తెలిపింది. శ్రియా శరణ్ ప్రస్తుతం తన తదుపరి సిరీస్ %-%షోటైమ్%-% విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసుకున్న కథాంశం సినీపరిశ్రమ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించేదే. ఇక్కడ అబద్ధాలు, మోసం, అధికారం, స్టార్‌డమ్ సహా చిత్ర పరిశ్రమలో తెరవెనుక వ్యవహారాలపై తెరకెక్కిన వెబ్ సిరీస్ ఇది అని శ్రీయ తెలిపింది. తాను డేటింగ్ వ్యవహారాల గురించి నిజం ఎప్పుడూ చెప్పలేదని శ్రీయ అంది. %--%నేను చాలా అబద్ధాలు చెప్పాను. నేను ఎవరితోనైనా డేటింగ్ చేస్తుంటే మీడియాతో %-%అతడు కేవలం స్నేహితుడు మాత్రమే%-% అని చెప్పాను. నేను డేటింగ్ చేస్తున్న ఎవరినీ ఎప్పుడూ అంగీకరించలేదు. నేనెప్పుడూ చూడను అని తెలిసినా కూడా సినిమా నాకు నచ్చిందని కూడా చెప్పిన సందర్భాలున్నాయి..అని తెలిపింది. ఇలాంటి అబద్ధాలు చాలా భయంకరమైనవి అని కూడా అంది. ఎప్పుడైనా నేను నాకు నచ్చింది చేస్తాను.. పరిశ్రమ ఎలా గ్రహిస్తుంది..? ఇతరులు మమ్మల్ని ఎలా చూస్తారు? అనేది వారి సమస్య.. మనది కాదు! అని కూడా శ్రీయ వ్యాఖ్యానించింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో షో టైమ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. మిహిర్ దేశాయ్ - సుమిత్ రాయ్ సంయుక్తగా దీనిని రూపొందించారు. మిహిర్ - అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ సమర్పించారు. ఇమ్రాన్ హష్మీ, రాజీవ్ ఖండేల్వాల్, మౌని రాయ్, నసీరుద్దీన్ షా, మహిమా మక్వానా కూడా కీలక పాత్రల్లో నటించారు. ఇది మార్చి 8న ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది.

20 ఏళ్ల తర్వాత కూడా అదే అందం

20 ఏళ్ల తర్వాత కూడా అదే అందం మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కాబోతుంది. మంచు మనోజ్ హీరోగా నటించిన శ్రీ సినిమాలో హీరోయిన్ గా నటించడం ద్వారా తెలుగు ప్రేక్షకులకు తమన్నా పరిచయం అయ్యింది. మొదట్లో ఆశించిన స్థాయిలో హిట్స్ దక్కకున్నా హ్యాపీడేస్ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. / హీరోయిన్ గా పుష్కర కాలం పాటు స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా సినిమాలు చేస్తూ వచ్చింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఇండస్ట్రీలో హీరోయిన్స్ అడుగు పెట్టిన పది పన్నెండు సంవత్సరాలకు ఫేడ్ ఔట్ అవుతూ ఉంటారు. కొందరు ఉండాలని ప్రయత్నించినా కూడా ఏదో ఒక కారణం వల్ల బరువు పెరగడం వంటివి జరిగి అందం తగ్గిపోతారు.

కానీ మిల్కీ బ్యూటీ తమన్నా మాత్రం ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు అవుతున్నా కూడా ఇంకా ఏమాత్రం తగ్గడం లేదు. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ తాజా ఫోటో షూట్ తో మరోసారి నిరూపించింది. తన నడుము అందం చూపిస్తూ క్లీవేజ్ షో తో మతి పోగొట్టిన ముద్దుగుమ్మ తమన్నా అందరిని మరోసారి సర్‌ప్రైజ్ చేసింది. ఈ స్థాయిలో అందంగా ఉండటం వల్లే ఇప్పటికి కూడా బిజీగా ఉంది. ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాల్లో వరుసగా నటించకున్నా కూడా ఈమె తోటి హీరోయిన్స్ తో పోల్చితే మాత్రం బిజీగానే ఉంది. సినిమాలు, సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బం, ఐటెం సాంగ్స్ ముఖ్యంగా సోషల్ మీడియా... ఇలా ప్రతి చోట కూడా తమన్నా కనిపిస్తూ కన్నుల విందు చేస్తూనే ఉంది.